

# సకల జనుల సౌభాగ్య తెలంగాణ

## ప్రగతి ప్రణాళిక 2023

మన మోదీ గ్యారంటీ

బిజెపి భరోసా

ప్రగతి ప్రణాళిక
2023

# భారతీయ జనతా పార్టీ
# తెలంగాణ

# విషయ సూచిక


| | |
|---|---|
| వసుధైవ భారతం-సకల జనుల సౌభాగ్య తెలంగాణ | 05 |
| రాష్ట్ర అధ్యక్షుడి లేఖ | 06 |
| ముఖ్యాంశాలు | 08-15 |
| సుస్థిర సుపరిపాలన | 17-22 |
| సస్యశ్యామల రైతు | 23-34 |
| సుశిక్షిత యువత | 35-40 |
| సంపూర్ణ ఆరోగ్యం | 41-44 |
| స్త్రీ సాధికారత | 45-50 |
| సర్వోత్తమ మౌలిక సదుపాయాలు | 51-58 |
| సమ్మిళిత అభివృద్ధి | 59-68 |
| సాంస్కృతిక పునరుజ్జీవనం | 69-74 |
| సమతుల్య ఆర్థిక- పారిశ్రామిక ప్రగతి | 75-79 |



# వసుధైవ భారతం

## సకల జనుల సౌభాగ్య తెలంగాణ

### "నా తెలంగాణ కోటి రతనాల వీణ"

కాకతీయులు, శాతవాహనుల కాలంలో తెలంగాణ సాంస్కృతికంగా, సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందింది. నాటి పరిపాలన ప్రజల్ని స్వావలంబనతో, సాధికారత సాధించేలా సాగింది. కానీ నిజాం నిరంకుశ పాలన అందుకు పూర్తి విరుద్ధంగా, ప్రజల్ని అసహాయుల్ని చేస్తూ, ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు పెరిగేలా చేసింది. భూములు, వనరుల పంపిణీలో తీవ్ర హెచ్చుతగ్గులతో అత్యధిక శాతం సంపద, అధికారం కేవలం ఒక వర్గానికి చెందిన ధనికుల అధీనంలో ఉండడం వల్ల పేదరికం తీవ్రమయ్యి సామాజిక అసమానతలు ఏర్పడ్డాయి. దీనికి తోడు తెలంగాణ సాంస్కృతిక వారసత్వం కూడా నిజాం నిరంకుశత్వానికి ధ్వంసమైంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మరియు తెలంగాణ ప్రజల పట్ల పూర్తి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల దేశంలోనే అత్యధిక రైతు ఆత్మహత్యలు తెలంగాణలో నమోదయ్యాయి. కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించడం వల్ల తెలంగాణ అస్తిత్వం కూడా ప్రశ్నార్థకంగా మారింది. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, తన వారసత్వ రాజకీయాలు, అధికార దుర్వినియోగం, అవినీతి వల్ల దారుణమైన అపఖ్యాతిని మూటగట్టుకుంది. సుదీర్ఘ విద్యుత్ కోతలు, అసంపూర్తిగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు, అవినీతిపూరిత పాలన వల్ల తెలంగాణ అభివృద్ధి చెందలేదు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో కూడా వనరుల పంపిణీలో అసమానతలు, అస్పష్టమైన ఆస్తుల విభజనతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది.

గత తొమ్మిదేళ్లలో, కేసీఆర్ పౌరుల హక్కులను కాలరాసి, ఆశలను చిదిమేసి, వారి త్యాగాలను అగౌరవపరిచారు. కేసీఆర్ మరియు అతని కుటుంబ సభ్యులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం తెలంగాణ సంపదని దోచుకొని, రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేశారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల్లో అవినీతి, కుటుంబ పాలన, నిధుల మళ్లింపు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్‌లలో జాప్యం, భూ కుంభకోణాలు కేసీఆర్ అవినీతి పాలనకు నిదర్శనం.

నీళ్ళు, నిధులు, నియామకాల కోసం 50 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు ప్రజలు చేసిన పోరాటం, వేలాది మంది అమరుల త్యాగాల వల్లే తెలంగాణ సాకారం అయింది. కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేస్తున్న పోరాటానికి బిజెపి అండగా నిలిచింది. గత ప్రభుత్వాల వైఫల్యాన్ని సరిచేసేందుకు **సకల జనుల సౌభాగ్య తెలంగాణ కోసం సామాజిక న్యాయం, ధాన్యం, విద్యా-వైద్య, స్త్రీభాగ్య, మౌలిక సదుపాయల, సమ్మిళిత, సాంస్కృతిక, ఆర్థిక అష్ట ఐశ్వర్యాలతో వస్తున్నాం.**

సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ మరియు సబ్‌కా ప్రయాస్‌లతో తెలంగాణ ప్రజలందరికీ న్యాయమైన, సమానమైన సేవలను అందించడం మా మార్గదర్శక సూత్రం. సకల జనుల సౌభాగ్య తెలంగాణ ప్రగతి ప్రణాళికతో రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలనను పునరుద్ధరించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన వేలాది మంది అమరవీరుల ఆకాంక్షలను సాకారం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

# రాష్ట్ర అధ్యక్షుడి లేఖ

నా ప్రియమైన సోదరులు మరియు సోదరీమణులారా,

అనేక సంవత్సరాల తపస్సు, త్యాగాల తర్వాత, 2014లో తెలంగాణ కొత్త రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ కోల్పోయిన పూర్వవైభవాన్ని తిరిగి పునరుద్ధరింపజేసే ఆశని, నూతన చరిత్రని సృష్టించే అవకాశాన్ని కల్పించింది. దురదృష్టవశాత్తు, ఈ చారిత్రాత్మక ఘట్టం తర్వాత, తెలంగాణ కేసీఆర్ నిరంకుశ పాలనలో బందీ అయ్యి అవినీతి, ఓటు బ్యాంక్ రాజకీయాలతో అప్రతిష్ట పాలై, సామాన్య ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.

**"సకల జనుల సౌభాగ్య తెలంగాణ"** అనే విజన్‌తో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోంది. గత 9 సంవత్సరాలలో, వివిధ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా ₹5.21 లక్షల కోట్లకు పైగా నిధులు తెలంగాణకు కేటాయించబడ్డాయి. మౌలిక సదుపాయాల పెంపు కోసం, కేంద్ర ప్రభుత్వం 2014 నుండి ₹1 లక్ష కోట్ల పెట్టుబడితో 2,500 కి.మీ జాతీయ రహదారిని నిర్మించింది. 12,000 కి.మీ గ్రామీణ రోడ్లు మరియు 250 కి.మీ కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేసింది. రామగుండంలో ఆర్ఎఫ్‌సీఎల్ పునరుద్ధరణ, బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు, కాజీపేటలో రైల్వే వ్యాగన్‌ల తయారీ యూనిట్ ప్రారంభోత్సవం తెలంగాణ పురోభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి స్పష్టమైన ఉదాహరణలు.

తెలంగాణకు తన పూర్వ వైభవం కల్పించడం, తద్వారా దాని ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సమన్యాయంగా చేర్చడమే మా **సకల జనుల సౌభాగ్య తెలంగాణ** యొక్క విజన్. ఐశ్వర్యం, సాంస్కృతిక అభివృద్ధితో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన **సకల జనుల సౌభాగ్య తెలంగాణ** కావాలనేది మా సంకల్పం .


బిజెపి పార్టీ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో ప్రజల ఆకాంక్షలకు అండగా నిలవడం నుండి సకలజనుల సంక్షేమంకై **సకల జనుల సౌభాగ్య తెలంగాణ** ప్రగతి ప్రణాళికతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే వరకు పూర్తి చిత్తశుద్ధితో కట్టుబడి ఉంది.

'సకల జనుల సౌభాగ్య తెలంగాణ ప్రగతి ప్రణాళిక 2023' రాష్ట్ర ప్రజలకు వారి ఆశయాలను నెరవేర్చే భరోసా ఇస్తుందని నేను విశ్వసిస్తున్నాను. మీ అమూల్యమైన తీర్పు తెలంగాణలో కమలం వికసించేలా చేస్తుందని మేము ఆశిస్తున్నాము.

**భారత్ మాతా కి జై!**



**జి కిషన్ రెడ్డి**
రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ
భారతీయ జనతా పార్టీ


సకల జనుల
సౌభాగ్య
తెలంగాణ

# ముఖ్యాంశాలు










## సుస్థిర సుపరిపాలన

- మేము కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో జరిగిన ఆర్థిక అవకతవకలను వెలికితీసేందుకు **ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (SIT)** ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.
- మేము అసెంబ్లీ మొదటి సెషన్‌లో **పేపర్ లీక్ బిల్లు** ప్రవేశపెట్టి, ప్రభుత్వ నియామక ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి మరియు యువత కోసం యూపీఎస్సీ తరహాలో ఒక న్యాయబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు చేస్తాం.
- మేము **ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తాం** మరియు ధరణి పోర్టల్ ద్వారా పాల్పడిన అక్రమాలను పరిష్కరించడానికి **మండల స్థాయి పరిష్కార విభాగాలను ఏర్పాటు** చేస్తాం.
- మేము **భూ, సరస్సుల మరియు దేవుని మాన్యాల ఆక్రమణదారులపై** కఠిన చర్యలు తీసుకోవడానికి మా ప్రభుత్వం ఏర్పాటైన 30 రోజుల్లోగా **ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (STF)** ని ఏర్పాటు చేస్తాం.

- మేము **9 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పింఛనుదారులకు ప్రతినెలా 5వ తేదీలోపు** వారి జీతాలు మరియు పింఛన్లు అందజేస్తాం.
- మేము **13,000 మంది సర్పంచ్‌లకు** సంబంధించిన **పెండింగ్ బిల్లులన్నీ** మా ప్రభుత్వం ఏర్పడిన **100 రోజుల్లో క్లియర్ చేస్తాం.**

## సస్యశ్యామల రైతు

- మేము చిన్న, సన్నకారు రైతులందరికీ **ఏడాదికి ₹12,000** ఆర్థిక సాయం అందించడానికి ప్రధాన మంత్రి కిసాన్ యోజన తరహాలో **'సీఎం రైతు గౌరవ నిధి'**ని ప్రారంభిస్తాం.
- మేము ప్రతి కౌలు రైతుకు **ఏడాదికి ₹6,000** ఆర్థిక సహాయం అందించేందుకు **'సీఎం కౌలు రైతు గౌరవ నిధి'**ని ప్రారంభిస్తాం.
- మేము కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను క్రమబద్ధీకరించి, తద్వారా వారందరికీ సంస్థాగత సహకారాన్ని అందించడానికి **'కౌలు రైతు సాధికారత చట్టం'** తీసుకువస్తాం.
- మేము **క్వింటాల్‌కు ₹3,100** చొప్పున వరిని కొనుగోలు చేయడానికి ప్రస్తుత కనీస మద్దతు ధరపై అదనపు బోనస్ అందిస్తాం.
- మేము **M S స్వామినాథన్ అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద ₹10,000 కోట్ల పెట్టుబడితో** వ్యవసాయ మండీలు, ఆధునిక APMCలు, సార్టింగ్ మరియు గ్రేడింగ్ యూనిట్లు, కోల్డ్ చెయిన్‌లు, వేర్‌హౌస్‌లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌లు, రైపనింగ్ ఛాంబర్‌లు మొదలైన సమగ్ర మౌలిక సదుపాయాల వ్యవస్థను అభివృద్ధి చేస్తాం.
- మేము మా ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో **పసుపు బోర్డు** ఏర్పాటు చేస్తాం.
- మేము నిజామాబాద్, జగిత్యాల, మెదక్‌లలో **మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపిస్తాం** మరియు 3 అనుబంధ ఇథనాల్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటును సులభతరం చేస్తాం.
- మేము పెండింగ్‌లో ఉన్న **భారీ నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ** యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తాం.



## సుశిక్షిత యువత

- మేము వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు మరియు కార్యాలయాలలో అన్ని **ఖాళీలను న్యాయబద్ధంగా మరియు పారదర్శకంగా భర్తీ చేస్తాం.**
- మేము ప్రతి సంవత్సరం **జాబ్ క్యాలెండర్‌ను విడుదల** చేసి, నోటిఫికేషన్ వెలువడిన **100 రోజుల్లో నియామక ప్రక్రియను పూర్తి** చేయడానికి కావలసిన మార్గదర్శకాలతో కూడిన **ప్రభుత్వ కొలువుల బిల్లును** ప్రవేశపెడతాం.
- మేము **విద్యకు చేయూత పథకం** ద్వారా బలహీన వర్గాలకు చెందిన ఉన్నత పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు **ఉచిత ల్యాప్‌టాప్‌లను అందజేస్తాం.**
- మేము **DSC (డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ)** డ్రైవ్‌ను నిర్వహించి, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు ఉండేలా **20,000 మందికి పైగా** ఉపాధ్యాయులను నియమిస్తాం.
- మేము క్రీడాకారుల కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడానికి **ఐదు అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను** నిర్మిస్తాం.

## సంపూర్ణ ఆరోగ్యం

- మేము **ఆయుష్మాన్ భారత్** లబ్ధిదారులకు **₹5 లక్షలకు మించిన** వైద్య ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కవర్ చేస్తాం.
- మేము ప్రతి ఒక్కరికీ మందులను చవకగా అందించడానికి ప్రతి మండలంలో ఒక **'జన ఔషధీ కేంద్రం'**ని ఏర్పాటు చేస్తాం.
- మేము బలహీన వర్గాలకు చెందిన అన్ని కుటుంబాలకు ఉచిత వైద్య పరీక్ష సేవలు అందించడానికి **'ఆరోగ్య భద్రత పథకం'**ని ప్రారంభిస్తాం.
- మేము **₹20,000 కోట్ల పెట్టుబడితో** అందరికీ వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి **'తెలంగాణ ధన్వంతరి మిషన్ 2030'**ని ప్రారంభించడం ద్వారా పటిష్టమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.
- మేము AIIMS తరహాలో **4 కొత్త TIMS (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఆదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ మరియు మెదక్‌లలో ఏర్పాటు చేస్తాం.

- మేము ఆరోగ్య శాఖలో **15,000 ఖాళీలను పునరుద్ధరింపబడిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు** ద్వారా మా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1 సంవత్సరంలోపు భర్తీ చేస్తాం.

## స్త్రీ సాధికారత

- మేము బలహీన వర్గాలకు చెందిన మహిళలందరికీ **₹450కే గ్యాస్ సిలిండర్లు** అందజేస్తాం.
- మేము **దుర్గాబాయి దేశ్‌ముఖ్ పథకం** ప్రారంభించి బలహీన వర్గాలకు చెందిన ఆడబిడ్డలకు కేజీ నుండి పీజీ వరకు **ఉచిత మరియు నాణ్యమైన విద్యను** అందిస్తాము.
- మేము మహిళా సాధికారత కోసం **ఆడబిడ్డ పథకం** ప్రారంభించి ఆడబిడ్డల చదువు కోసం **₹2,00,000 వరకు ఆర్థిక సాయంగా** బిడ్డ పుట్టిన నాటి నుండి 21 ఏళ్లు నిండేవరకు విడతల వారీగా అందిస్తాం.
- మేము 12వ తరగతిలో ప్రతిభ కనబరిచిన ఆడబిడ్డలకు **ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్లను** అందించేందుకు **సరస్వతీ సారథి పథకం** ప్రారంభిస్తాం.
- మేము **సీఎం మాతృ వందన పథకం** ప్రారంభించి, గర్భిణీలు మరియు బాలింతలకు **₹15,000 ఆర్థిక సహాయం** అందిస్తాం.
- మేము 5 లక్షల గ్రామీణ మహిళలను **లక్షాధికారి అక్కలుగా** చేసే లక్ష్యంతో **ప్రధానమంత్రి లక్‌పతి దీదీ యోజన** ద్వారా అత్యాధునిక టెక్నాలజీలలో నైపుణ్య శిక్షణ అందిస్తాం.
- మేము మహిళా **SHG (స్వయం సహాయక సంఘం)** లకు సంబంధించి **₹4,000 కోట్ల వడ్డీ బకాయిలను** తొలి కేబినెట్ భేటీలోనే చెల్లిస్తాం. మేము SHGలోని **ప్రతి మహిళ ₹1,00,000 వరకు వడ్డీలేని రుణాలు పొందేలా శక్తి క్రెడిట్ కార్డులను** అందిస్తాం.
- మేము తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో **3 సంపూర్ణ మహిళా బెటాలియన్లు** - గోదావరి, కృష్ణా మరియు తుంగభద్రలను ఏర్పాటుచేస్తాం.

## సర్వోత్తమ మౌలిక సదుపాయాలు

- మేము **₹10,000 కోట్ల బడ్జెట్‌తో మిషన్ ప్రగతి రథాలు** ప్రారంభించి, 10 నగరాలు - వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, జహీరాబాద్, నల్గొండ, సూర్యాపేట, కామారెడ్డిని ఆధునీకరిస్తాం.

- మేము **ఉడాన్ పథకంలో** భాగంగా **6 కొత్త ప్రాంతీయ విమానాశ్రయాలను** వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాల్లో ఏర్పాటుచేసి 2028 కల్లా ప్రారంభమయ్యేలా కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని నలుదిక్కులనూ చుట్టేసేలా **1,500 కి.మీల కొమురం భీం డైమండ్ ఎక్స్‌ప్రెస్ వే** నిర్మించి ఆదిలాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను 6 లేన్ల రహదారులతో అనుసంధానం చేస్తాం.
- మేము **₹26,000 కోట్లతో** దేశంలోనే **తొలి ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టును** హైదరాబాద్‌లో నిర్మించి, శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము **T-లైన్** పేరిట హై-స్పీడ్ రైల్ కారిడార్‌ను నిర్మించి **నమో భారత్ రైలు సేవలతో** రాష్ట్రంలో అంతర్గత ప్రయాణాలను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తాం.
- మేము ప్రపంచ స్థాయి మూసీ రివర్‌ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నది శుద్ధీకరణ మరియు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ **₹5,000 కోట్ల బడ్జెట్‌తో** సబర్మతి రివర్‌ఫ్రంట్ తరహాలో **మూసీ పునరుజ్జీవన మిషన్‌ను** ప్రారంభిస్తాం.
- మేము హైదరాబాద్ సబర్బన్ ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా మరియు సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు జాతీయ రాజధాని ప్రాంతం (NCR) తరహాలో **రాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని** ఏర్పాటు చేస్తాం.



భారతీయ జనతా పార్టీ
తెలంగాణ



## సమ్మిళిత అభివృద్ధి

- **మేము వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిని తెలంగాణ ముఖ్యమంత్రిగా చేస్తాం.**
- మేము రాజ్యాంగ విరుద్ధమైన మత ఆధారిత రిజర్వేషన్లను తొలగించి, **ఎస్టీలకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తాం, ఓబీసీ రిజర్వేషన్లను కూడా పెంచుతాం.**
- మేము **షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణకు** కట్టుబడి ఉన్నాము మరియు ఉప వర్గీకరణకు చట్టపరమైన అడ్డంకులు లేకుండా చూస్తాం.
- మేము **పీఎం విశ్వకర్మ పథకం** అమలుచేసి, **చేతివృత్తుల వారికి ₹15,000** ఆర్థిక సాయం అందించడం ద్వారా వారు అత్యాధునిక పనిముట్లు కొనుగోలు చేసేందుకు సహకరిస్తాం.
- మేము చేనేత కార్మికులందరికీ **₹1 లక్ష వరకు వడ్డీ రహిత రుణాలు** అందించడం కోసం **కొండా లక్ష్మణ్ బాపూజీ నేతన్న క్రెడిట్ కార్డులు** అందజేస్తాం.
- మేము కల్లు గీత కార్మికులందరి రవాణా అవసరాల కోసం **ఉచితంగా మోపెడ్స్** అందించేందుకు **సర్వాయి పాపన్న గౌడ్ గీతన్న వాహన పథకం** ప్రారంభిస్తాం.
- మేము వచ్చే 5 ఏళ్లలో **ఎస్సీ సబ్ ప్లాన్ కింద ₹1.5 లక్షల కోట్లు** కేటాయించి, తెలంగాణలోని 60 లక్షల ఎస్సీల సమగ్ర అభివృద్ధి, అభ్యున్నతికి పాటుపడతాం.
- మేము ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఓబీసీ సర్టిఫికెట్లు అందుకుంటున్న **మాదాసి కురువ వర్గానికి ఎస్సీ సర్టిఫికెట్లు** మంజూరు చేస్తాం.
- మేము మాల మరియు మాదిగ వర్గాల కోసం **ప్రత్యేక సంక్షేమ బోర్డులు** ఏర్పాటుచేస్తాం.
- మేము **కొమురం భీం వనబంధు కల్యాణ్ యోజన** ద్వారా గిరిజనుల కోసం ఐదేళ్లలో **₹1 లక్ష కోట్లు** కేటాయించి, 35 లక్షల గిరిజనుల సమగ్ర అభివృద్ధి, అభ్యున్నతికి కృషి చేస్తాం.
- మేము పోడు భూముల సమస్యను పరిష్కరించి **పోడు రైతులు అందరికీ పట్టాలు** అందిస్తాం.
- మేము ములుగులో **సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్శిటీ** త్వరగా పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తాం.
- మేము **విదేశాల్లోని తెలంగాణవాసుల సంక్షేమం** కోసం కొత్త శాఖను ఏర్పాటు చేస్తాం.

- మేము **అంత్యోదయ గృహ పథకం** ప్రారంభించి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంతింటి నిర్మాణానికి హామీ ఇస్తూ పేద, ఎస్సీ, ఎస్టీ, సంచార జాతులు, పాక్షిక సంచార జాతులు, వెనుకబడిన తరగతుల వారికి ప్లాటు కేటాయించి

## సాంస్కృతిక పునరుజ్జీవనం

- మేము తెలంగాణపై విదేశీ దురాక్రమణదారుల శతాబ్దాల అణచివేతకు సెలవు పలికి తెలంగాణ పునర్వైభవానికి ప్రణాళికను రూపొందించేందుకు **త్రిలింగదేశ కమిటీని ఏర్పాటు** చేస్తాం. ఆ దిశలో తొలి అడుగుగా హైదరాబాద్‌ను భాగ్యనగరంగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా మరియు నిజామాబాద్‌ను ఇందూరుగా వాటి అసలు పేర్లను పునరుద్ధరిస్తాం.
- మేము **తెలంగాణ విమోచన ఉత్సవాలను** పూర్తి రాష్ట్ర ప్రభుత్వ గౌరవాలతో **3 రోజుల పాటు** ఘనంగా నిర్వహిస్తాం.
- మేము **తెలంగాణ రజాకార్ల అకృత్యాల సంస్మరణ రోజుగా** ఆగస్టు 27వ తేదీని 1948 నాటి బైరాన్‌పల్లి మారణకాండ స్మరణలో భాగంగా నిర్వహిస్తాం.
- మేము తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో **₹500 కోట్లు కేటాయిస్తూ** స్వతంత్ర ఆలయ బోర్డులు ఏర్పాటుచేసి, 5 పురాతన ఆలయాల పునరుద్ధరణ, పునరుజ్జీవనం మరియు ఆధునీకరణ చేస్తాం.
- మేము భద్రాచలం ఆలయ నగరిలో భక్తులకు అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా మునుపెన్నడూ లేని విధంగా **శ్రీ రామభద్ర కారిడార్‌ను** అభివృద్ధి చేస్తాం.
- మేము మేడారం జాతరను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తాం. మేము **₹100 కోట్లతో మేడారం జాతర నిధిని** ఏర్పాటు చేసి, కుంభమేళా తరహాలో మేడారం యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందిస్తాం.
- మేము **అర్చకులందరికీ నెలవారీ ₹11,116** గౌరవ వేతనం అందిస్తాం.
- మేము హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో **పైడి జయరాజ్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్‌ను** ఏర్పాటు చేస్తాం.
- మేము **దసరా బుట్ట పథకం** ప్రారంభించి, అన్ని ఇండ్లలోనూ దసరా పండుగ సమాన ఉత్సాహంతో జరుపుకునేలా బలహీన వర్గాల మహిళలందరికీ నూనె, బెల్లం, నువ్వులు, అటుకులు, చింతపండుతో కూడిన బుట్టలను పంపిణీ చేస్తాం.

# సమతుల్య ఆర్థిక పారిశ్రామిక ప్రగతి

- మేము 2028 నాటికి తెలంగాణను **500 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా** మారుస్తాం.
- మేము 4 ఇండస్ట్రియల్ నోడ్‌లకు ప్రాధాన్యతనిస్తూ మునుపెన్నడూ లేని విధంగా **ఇండస్ట్రియల్ డైమండ్ కారిడార్‌ను** అభివృద్ధి చేస్తాము.
- మేము **4 కొత్త టెక్స్‌టైల్ పార్కులను** పోచంపల్లి, గద్వాల్, నారాయణ్‌పేట్ మరియు ఆసిఫాబాద్‌లో ఏర్పాటుచేస్తాం.
- మేము **₹10,000 కోట్లతో** ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం ద్వారా MSMEల సంఖ్యను రెండింతలు చేయడంతో పాటు అదనంగా **20 లక్షల ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు** కల్పిస్తాం.







# సుస్థిర సుపరిపాలన

మేము “ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క” అనే పాలనా నమూనాతో, కుటుంబ పాలన, అవినీతి, నిరంకుశ పాలన అనే శృంఖలాల నుండి “నకల జనుల సౌభాగ్య తెలంగాణలో నుపరిపాలన” దిశగా పయనిస్తాం.

## నీళ్ళు, నిధులు, నియామకాలు, భూమి, మరియు పథకాల అమలులో కుంభకోణాలపై ధర్మయుద్ధం

### నీటి కుంభకోణాలపై పోరాటం

- మేము కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన ఆర్థిక అవకతవకలను వెలికితీసేందుకు **ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (SIT)** ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

### నిధుల కుంభకోణాలపై పోరాటం

- మేము మా ప్రభుత్వం ఏర్పడిన 1 నెలలోపు గత 9 ఏళ్లలో జరిగిన **తెలంగాణ ఆర్థిక నిధుల దుర్వినియోగంపై** ఆడిట్‌ను చేపట్టి **శ్వేతపత్రాన్ని** విడుదల చేస్తాం.
- మేము మా ప్రభుత్వం ఏర్పడిన 1 నెలలోపు గత 9 ఏళ్లలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి కేటాయించిన నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేయడానికి ఒక **ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, శ్వేతపత్రం విడుదల చేస్తాం.**
- మేము అవినీతి **కుంభకోణాలన్నింటిపై శ్వేతపత్రం** విడుదల చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు **ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను** ఏర్పాటు చేస్తాం.
- మేము **ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (SIT)** ఏర్పాటు చేసి, గత 10 సంవత్సరాలలో కేటాయించబడిన అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులను సమీక్షించి, **అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్** చేస్తాం.

### నియామకాల కుంభకోణాలపై పోరాటం

- మేము అసెంబ్లీ మొదటి సెషన్‌లో **పేపర్ లీక్ బిల్లు** ప్రవేశపెట్టి, ప్రభుత్వ నియామక ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి మరియు యువత కోసం యూపీఎస్సీ తరహాలో ఒక న్యాయబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు చేస్తాం.
- మేము తెలంగాణ యువతకు న్యాయం చేయడం కోసం **2014 నుంచి జరిగిన అన్ని నియామకాలపై సీబీఐ విచారణ** జరిపించి, అక్రమాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

### భూ కుంభకోణాలపై పోరాటం

- మేము **ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తాం** మరియు ధరణి పోర్టల్ ద్వారా పాల్పడిన అక్రమాలను పరిష్కరించడానికి **మండల స్థాయి పరిష్కార విభాగాలను ఏర్పాటు** చేస్తాం.
- మేము **భూ మరియు సరస్సుల ఆక్రమణదారులపై** కఠిన చర్యలు తీసుకోవడానికి మా ప్రభుత్వం ఏర్పాటైన 30 రోజుల్లోగా **ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (STF)**ని ఏర్పాటు చేస్తాం.

- మేము **ఆలయ భూముల ఆక్రమణదారులపై** కఠిన చర్యలు తీసుకోవడానికి **ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (STF)**ని ఏర్పాటు చేస్తాం మరియు నిర్ణీత గడువులోగా న్యాయం జరిగేలా ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తాం.
- మేము అక్రమ ఇసుక మైనింగ్ హాట్‌స్పాట్‌లన్నింటినీ గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి **ఇసుక మైనింగ్ రెగ్యులేటరీ అథారిటీని** ఏర్పాటు చేస్తాము. స్థిరమైన మైనింగ్ ప్రక్రియను నిర్ధారించడానికి ఇసుక మైనింగ్ పాలసీ 2024ని కూడా విడుదల చేస్తాం.

## పథకాల కుంభకోణాలపై పోరాటం

- మేము **రైతుబంధులో** జరిగిన అవకతవకలపై విచారణ కోసం **ప్రత్యేక దర్యాప్తు బృందం(SIT)** ని ఏర్పాటు చేస్తాం.
- మేము **ఎరువుల అక్రమ వ్యాపారాన్ని మరియు నకిలీ విత్తనాల రాకెట్‌ను** ఛేదించడానికి **ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (STF)** ని ఏర్పాటు చేస్తాం మరియు అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తాం.
- మేము ఒక **ఉన్నత స్థాయి కమిటీని** నియమించి కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, దళితబంధు, గొర్రెల పంపిణీ, ఆసరా పింఛన్లు తదితర పథకాల అమలులో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తాం.
- మేము MGNREGS, మధ్యాహ్న భోజన పథకం వంటి **కేంద్ర ప్రభుత్వ పథకాల** నిధులను ప్రస్తుత ప్రభుత్వం దుర్వినియోగం చేయడంపై విచారణలో కేంద్ర దర్యాప్తు సంస్థలతో సహకరిస్తాము మరియు అక్రమాలలో ప్రమేయం ఉన్న అందరిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క పాలన

- మేము **9 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పింఛనుదారులకు** ప్రతినెలా 5వ తేదీలోపు వారి **జీతాలు మరియు పింఛన్లు** అందేలా చూస్తాం.
- మేము **13,000 మంది సర్పంచ్‌లకు** సంబంధించిన **పెండింగ్ బిల్లులన్నీ** మా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో క్లియర్ చేస్తాం.
- మేము ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్న ప్రతి సర్పంచ్ కుటుంబానికి **₹20 లక్షల పరిహారం** మరియు ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తాం.
- మేము **ఆస్పిరేషనల్ మండల్ ప్రోగ్రామ్‌ను** 100 కొత్త మండలాలకు వర్తింపజేసి, వాటిని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం.
- మేము రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో ప్రతిరోజూ బయటపడుతున్న ఫుడ్ పాయిజనింగ్ కేసులను పరిశీలించడానికి **ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను** ఏర్పాటు చేస్తాం మరియు సేవలను

మెరుగుపరచడం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం.

- మేము రైతులకు వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని అందించడానికి మరియు నిపుణులతో ఏ సమయంలోనైనా మాట్లాడేందుకు వీలుగా ఆన్-డిమాండ్ కాల్ సేవల కొరకు **రైతు సువిధ యాప్‌ను** ప్రారంభిస్తాం.

- మేము నష్టాల్లో కూరుకుపోయిన తెలంగాణ **పవర్ డిస్కమ్‌లను** పునరుద్ధరించడానికి **సమగ్ర ప్రణాళికను** రూపొందిస్తాం.

- మేము కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటా పొందేందుకు **కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ - II (KWDT-II)** ముందు తెలంగాణ వాదనలు బలంగా వినిపిస్తాం.



## అవినీతి రహిత తెలంగాణ

- మేము **లోకాయుక్త** సంస్థకు స్వతంత్రత కల్పించి, ఖాళీలన్నీ భర్తీ చేయడం ద్వారా సంస్థను బలోపేతం చేస్తాం.
- మేము **అవినీతి నిరోధక సంస్థను బలోపేతం** చేయడంలో భాగంగా అవినీతి కేసులను పరిష్కరించడానికి అదనపు సిబ్బంది (ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఇన్వెస్టిగేటింగ్ అఫీసర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మొ.) మరియు అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.
- మేము అవినీతి ఘటనల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రజలకు 24x 7 అందుబాటులో ఉండేలా **అవినీతి నిరోధక హెల్ప్‌లైన్ నంబర్ (1300)**ని ప్రారంభిస్తాము.
- మేము తెలంగాణను ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేయడానికి మోసగాళ్లు, మోసపూరిత విధానాల నుండి డబ్బు రికవరీ చేయడానికి ఒక **ఫైనాన్షియల్ రికవరీ ప్రణాళికను** రూపొందిస్తాం.
- మేము మునుపెన్నడూ లేని విధంగా **CM డ్యాష్‌బోర్డ్** ప్రారంభించడం ద్వారా ప్రభుత్వ పథకాలు మరియు విధానాల అమలు స్థితిని పౌరులందరూ ఆన్‌లైన్‌లో తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తాం.
- మేము భవన నిర్మాణాలకు లైసెన్సులు, అనుమతులు పొందేందుకు **సింగిల్ విండో వ్యవస్థను** ఏర్పాటు చేస్తాం.
- మేము **గేటెడ్ కమ్యూనిటీలలోని ఫ్లాట్‌ల విద్యుత్ టారిఫ్‌లను సాధారణ గృహ విద్యుత్ టారిఫ్‌లతో సమానంగా** తీసుకువస్తాం. క్లబ్‌హౌస్‌లు, వ్యాయామశాలలు మొదలైన వాటికి వేర్వేరు స్లాబ్‌లు ఉండే విధానం కొనసాగిస్తాం.

## మాదకద్రవ్య రహిత తెలంగాణ కోసం

- మేము **అక్రమ మద్య విక్రయాలను నియంత్రించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు** చేస్తాం మరియు మరింత కఠినమైన నిబంధనలను అమలు చేసేలా విధివిధానాలు రూపొందిస్తాం.
- మేము **మాదకద్రవ్య రహిత తెలంగాణ** కోసం కృషి చేసేందుకు **సమగ్ర మాదకద్రవ్య నిరోధక ప్రణాళికను** రూపొందిస్తాం.
- మేము మాదకద్రవ్య మరియు మద్యపాన వ్యసనాల నుండి యువతను బయటపడేయడానికి **పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.**

## సురక్షితమైన మరియు స్థిరమైన సమాజం కోసం

- మేము **₹1,000 కోట్లకు పైగా నిధులతో పోలీసు బలగాల బలోపేతానికి** మరియు ఆధునీకరణకు సరికొత్త ఆయుధాలు, శిక్షణ గాడ్జెట్‌లు, అధునాతన సమాచార సాధనాలు మరియు ఫోరెన్సిక్ పరికరాలు మొదలైన వాటిని కొనుగోలు చేస్తాం.
- మేము అన్ని పోలీస్ స్టేషన్లలో **సైబర్ హెల్ప్ డెస్క్‌లను** ఏర్పాటు చేస్తాం.
- మేము ఉగ్రవాద సంస్థలు మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సత్వర చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో **తెలంగాణ స్టేట్ వింగ్ ఎగైనెస్ట్ రిలిజియస్ ఫండమెంటలిజం అండ్ టెర్రర్ (T-SWIFT)** పేరిట ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం.
- మేము గ్రూమింగ్ జిహాద్‌కు పాల్పడేవారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటాం మరియు ఈ విషయంలో అవగాహన కల్పించడానికి **కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మెకానిజంను** నిర్మిస్తాము.
- మేము ప్రతి మండలంలో గోశాలలను ఏర్పాటు చేసి, **గోవులకు సంరక్షణ కల్పిస్తాం.**
- మేము **₹500 కోట్లు** కేటాయించి గోశాలలు, ఎద్దుల పెంపకందారులు, దేశీ ఆవుల డెయిరీ ఫామ్‌లను ప్రోత్సహిస్తాం.
- మేము గోవధకు పాల్పడినవారికి కఠిన శిక్షలు విధించేందుకు కర్నాటక పశువధ నిరోధక చట్టం - 2020 తరహాలో **తెలంగాణ గోహత్య నిషేధం మరియు జంతు నిరోధక చట్టం - 1977**ను సవరిస్తాము.
- మేము **యూనిఫాం సివిల్ కోడ్ (UCC)** అమలు కోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తాం.
- మేము తెలంగాణలో **జాతీయ పౌర రిజిస్టర్ (N R C )** ని ప్రవేశపెడతాం మరియు రాష్ట్రంలోని అక్రమ వలసదారులను బహిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకుంటాం.






# సస్యశ్యామల రైతు

వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన తెలంగాణకు వెన్నుదన్నుగా 65 లక్షల మంది రైతులు ఉన్నారు. ప్రతి రైతుకు అండగా నిలవడం ద్వారా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ సమాజం కోసం ఒక బలమైన వ్యవస్థను నిర్మించడానికి వ్యవసాయ బడ్జెట్‌కు ప్రాధాన్యతను ఇవ్వడం మా లక్ష్యం. **"సకల జనుల సౌభాగ్య తెలంగాణలో సస్యశ్యామల రైతు"** కోసం సమానమైన, సమగ్రమైన మరియు ఆధునికమైన రైతు-కేంద్రీకృత వ్యవసాయ విధి విధానాలను తీసుకువస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాం.

# వ్యవసాయం చేసే ప్రతి రైతు సంక్షేమం

## రైతు సంక్షేమం

- మేము చిన్న, సన్నకారు రైతులందరికీ **ఏడాదికి ₹12,000** ఆర్థిక సాయం అందించడానికి ప్రధాన మంత్రి కిసాన్ యోజన తరహాలో **'సీఎం రైతు గౌరవ నిధి'**ని ప్రారంభిస్తాం.
- మేము సుముఖులైన రైతులందరికీ **నెలకు ₹ 3,000** పెన్షన్ ప్రయోజనాలను అందజేయడానికి ప్రధాన మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన తరహాలో **'రైతు ఆత్మ గౌరవ పథకం'**ను ప్రారంభిస్తాం.
- మేము రైతులు మరియు వ్యవసాయ కూలీల పిల్లలందరికీ ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్‌లను అందించడానికి **'రైతు బిడ్డ స్కాలర్‌షిప్ పథకం'**ను ప్రారంభిస్తాం.

## కౌలు రైతు సంక్షేమం

- మేము ప్రతి కౌలు రైతుకు ఏడాదికి **₹6,000** అర్థిక సహాయం అందించేందుకు **'సీఎం కౌలు రైతు గౌరవ నిధి'**ని ప్రారంభిస్తాం.
- మేము కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను క్రమబద్ధీకరించి, తద్వారా వారందరికీ సంస్థాగత సహకారాన్ని అందించడానికి **'కౌలు రైతు సాధికారత చట్టం'** తీసుకువస్తాం.

## రైతు కూలీ సంక్షేమం

- మేము సుముఖులైన భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ నెలకు **₹3,000** పెన్షన్ ప్రయోజనాలను అందజేయడానికి ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజన తరహాలో **'రైతు కూలీ ఆత్మ గౌరవ పథకం'**ను ప్రారంభిస్తాం.
- మేము 60 లక్షల మంది వ్యవసాయ కూలీల సాధికారత, అభ్యున్నతి కోసం **'రైతు కూలీ సంక్షేమ బోర్డు'**ను ఏర్పాటు చేస్తాం.



## చిన్న, సన్నకారు రైతాంగానికి వ్యవసాయం ఆర్థికంగా సులభతరం చేయడం

- మేము ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల తరహాలో రైతుల వ్యవసాయ అవసరాలన్నీ తీర్చడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక **రైతు సమృద్ధి కేంద్రాన్ని** ఏర్పాటు చేస్తాం.
- మేము చిన్న, సన్నకారు రైతులందరికీ అధిక దిగుబడినిచ్చే **నాణ్యమైన విత్తనాలను ఉచితంగా** అందజేస్తాం.
- మేము **ఎరువులపై అదనపు సబ్సిడీని** అందిస్తాం మరియు ఏడాది పొడవునా ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తాం.
- మేము కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ **యంత్రాలపై 50% వరకు సబ్సిడీని** పునరుద్ధరిస్తాం.
- మేము కొత్త సౌర ఆధారిత పంపుల ఇన్‌స్టాలేషన్ మరియు ఇప్పటికే ఉన్న పంపుసెట్ల సోలారైజేషన్ కోసం 60% సబ్సిడీని అందించడానికి **ప్రధానమంత్రి కుసుమ్ (PM KUSUM)** పథకాన్ని అమలు చేస్తాం.
- మేము రైతులకు **₹1 లక్ష** వరకు వడ్డీ లేని రుణాలను **కిసాన్ క్రెడిట్ కార్డ్** ద్వారా అందజేతను కొనసాగిస్తాం.
- మేము ఆధునిక సౌకర్యాలతో **6 విత్తన పరీక్షా ప్రయోగశాలలను** తెలంగాణలోని అన్ని వ్యవసాయ-వాతావరణ జోన్లలో ఏర్పాటు చేస్తాం. ప్రతి మండలంలో ఒక కొత్త **భూసార పరీక్షా ప్రయోగశాలను** కూడా ఏర్పాటు చేస్తాం.
- మేము **M S స్వామినాథన్ అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద ₹10,000 కోట్ల పెట్టుబడితో** వ్యవసాయ మండీలు, ఆధునిక APMCలు, సార్టింగ్ మరియు గ్రేడింగ్ యూనిట్లు, కోల్డ్ చెయిన్‌లు, వేర్‌హౌస్‌లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌లు, రైపనింగ్ ఛాంబర్‌లు మొదలైన సమగ్ర మౌలిక సదుపాయాల వ్యవస్థను అభివృద్ధి చేస్తాం.
- మేము **'రైతే రాజు పథకం'** ప్రారంభించి, 1,000 నూతన F P O ( రైతు ఉత్పత్తిదారుల సంస్థ) లను ప్రోత్సహించడానికి ఒక్కో సంస్థకు **₹18 లక్షల వన్-టైమ్ గ్రాంట్** మరియు **₹5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను** అందిస్తాం.
- మేము మొత్తం **800 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(AEO)** పోస్టులను భర్తీ చేయడం ద్వారా వ్యవసాయంలో విజ్ఞానం మరియు సాంకేతికత మధ్య అంతరాన్ని తగ్గిస్తాం.

- మేము ప్రతి ఏటా 100 మంది రైతులను అమెరికా, జపాన్, ఇజ్రాయెల్ మొదలైన దేశాలకు పంపించి ఉత్తమ విదేశీ వ్యవసాయ విధానాల గురించి అవగాహన పొందడానికి **రైతు విదేశీ అధునిక వ్యవసాయ శిక్షణను** ప్రారంభిస్తాం.

## సమగ్ర ధాన్యలక్ష్మీ ప్రణాళిక

- మేము రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం మరియు పంటల వైవిధ్యాన్ని పెంచడమే లక్ష్యంగా తొమ్మిది పంటలతో **సమగ్ర ధాన్యలక్ష్మి మిషన్‌ను** ప్రారంభిస్తాం.

### వరి ధాన్యలక్ష్మీ మిషన్

- మేము **క్వింటాల్‌కు ₹3,100** చొప్పున వరిని కొనుగోలు చేయడానికి ప్రస్తుత కనీస మద్దతు ధరపై అదనపు బోనస్ అందిస్తాం.
- మేము సుముఖంగా ఉన్న రైతులందరి నుంచి వరి సేకరించడానికి **వరి సేకరణ కేంద్రాలను రెట్టింపు** చేస్తాం.

### చిరు ధాన్యలక్ష్మీ మిషన్

- మేము సుముఖులైన **రైతుల నుండి చిరుధాన్యాలను కనీస మద్దతు ధర కల్పించి సేకరిస్తాం** మరియు సేకరణకు కావలసిన మౌలిక సదుపాయాలను విస్తరించి, అభివృద్ధి చేస్తాం.
- మేము **4 శ్రీ అన్న ప్రాసెసింగ్ సెంటర్లను** ఖమ్మం, వరంగల్, ఆసిఫాబాద్, భూపాలపల్లిలో ఏర్పాటు చేయడం ద్వారా 2028 నాటికి **చిరుధాన్యాల ఎగుమతులను రెట్టింపు** చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తాం.
- మేము చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహకంగా **హెక్టారుకు ₹10,000** అందించడం ద్వారా చిరుధాన్యాల దిగుబడిని రెట్టింపు చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తాం.
- మేము అన్ని ప్రధాన పట్టణ కేంద్రాలలో **50 ప్రత్యేక శ్రీ అన్న అవుట్‌లెట్‌లను** ఏర్పాటు చేయడం ద్వారా చిరుధాన్య ఆధారిత ఉత్పత్తులను విక్రయిస్తాం మరియు వాటికి ప్రచారం కల్పిస్తాం.
- మేము చిరుధాన్య ఆధారిత సాంప్రదాయ పానీయమైన **రాగి అంబలిని** తెలంగాణ రాష్ట్ర పానీయంగా ప్రకటిస్తాం.



## మొక్కజొన్న ధాన్యలక్ష్మీ మిషన్

- మేము మొక్కజొన్నను **క్వింటాల్‌కు ₹2,090** కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం మరియు **మొక్కజొన్న సేకరణ** మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం.
- మేము తెలంగాణ మార్క్‌ఫెడ్ ద్వారా **యాసంగి మొక్కజొన్న పంటను** సేకరిస్తాం.
- మేము మొక్కజొన్న ఉత్పత్తి చేసే ప్రధాన జిల్లాల్లో ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని రెట్టింపు చేయడానికి **మొక్కజొన్న ప్రాసెసింగ్ కేంద్రాలను** ఏర్పాటు చేస్తాము.

## పప్పు ధాన్యలక్ష్మీ మిషన్

- మేము పప్పుధాన్యాల సేకరణ కేంద్రాలను రెండింతలు చేసి **కనీస మద్దతు ధరకు** పప్పుధాన్యాల సేకరణ పెంచుతాం.
- మేము **తెలంగాణ పప్పుధాన్యాల ప్రోత్సాహక విధానం 2024**ను రూపొందిస్తాం.
- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణలో **పప్పుధాన్యాల పరిశోధనా కేంద్రం** ఏర్పాటు చేస్తాం.

## సోయాబీన్ ధాన్యలక్ష్మీ మిషన్

- మేము **సోయాబీన్ సాగు** విస్తీర్ణాన్ని రెట్టింపు చేయడానికి సమగ్ర ప్రణాళికను రూపొందిస్తాం.
- మేము ఆదిలాబాద్, నిర్మల్ మరియు కామారెడ్డి సోయాబీన్ క్రాప్ క్లస్టర్లలో **సోయాబీన్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ యూనిట్ల** ఏర్పాటుకు వెసులుబాటు కల్పిస్తాం.

## పత్తి ధాన్యలక్ష్మీ మిషన్

- మేము పత్తికి **క్వింటాల్‌కు ₹6,620** కనీస మద్దతు ధర కల్పించి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్రాల ద్వారా పత్తి సేకరణను సులభతరం చేస్తాం.
- మేము **250 కొత్త కాటన్ జిన్నింగ్ మిల్లుల** ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు అందించి పత్తి ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసే లక్ష్యం దిశగా అడుగులు వేస్తాం.
- మేము పత్తి పంటలో తెగుళ్ల నివారణ కోసం రైతులకు సాంకేతికత మరియు కావలసిన వనరులను సమకూర్చడానికి **కాటన్ పింక్ బోల్‌వార్మ్ మేనేజ్‌మెంట్** మిషన్‌ను ప్రారంభిస్తాం.

## పసుపు ధాన్యలక్ష్మీ మిషన్

- మేము మా ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో **పసుపు బోర్డు** ఏర్పాటు చేస్తాం.
- మేము సుముఖులైన రైతులందరి నుండి పసుపును సేకరించేందుకు **పసుపు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను** ఏర్పాటు చేస్తాం.
- మేము భారతదేశంలోనే **అతిపెద్ద టర్మరిక్ వాల్యూ చైన్ క్లస్టర్‌గా** నిజామాబాద్‌ను మార్చేందుకు అత్యాధునిక ప్రాసెసింగ్ కేంద్రాలు మరియు ఎగుమతి ప్రమోషన్

యూనిట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా **నిజామాబాద్ టర్మరిక్ సిటీని** అభివృద్ధి చేస్తాం.

- మేము తెలంగాణలోని **ఆర్మూర్ రకం పసుపుకు** జీఐ ట్యాగ్ కోసం కృషి చేస్తాం.

## ఆయిల్ పామ్ ధాన్యలక్ష్మి మిషన్

- మేము నేషనల్ ఆయిల్ పామ్ మిషన్ ఆదేశాల మేరకు 2030 నాటికి **ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు** పెంచుతాం.
- మేము ఆయిల్‌పామ్ తోటలు, అంతర పంటలు, యాంత్రీకరణ, మైక్రో ఇరిగేషన్ మొదలగు వాటిపై మొదటి నాలుగు సంవత్సరాల పంట కాలంలో **50% పెట్టుబడి రాయితీని** అందజేస్తాం.
- మేము **ఆయిల్ పామ్ సాగు జోన్లను** గుర్తించి ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట క్లస్టర్లలో **ప్రాసెసింగ్ యూనిట్లను** ఏర్పాటు చేస్తాం.

## మిర్చి ధాన్యలక్ష్మి మిషన్

- మేము ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో **మిర్చి నిల్వ మరియు ప్రాసెసింగ్ యూనిట్లను** ఏర్పాటు చేయడం ద్వారా మిర్చి ఎగుమతులను రెట్టింపు చేయడానికి కృషి చేస్తాం.
- మేము **ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డును** అత్యాధునిక మార్కెట్‌గా అభివృద్ధి చేస్తాం.
- మేము మిర్చి పంటలలో తెగుళ్లను సమర్థవంతంగా నివారించడం కోసం **మిర్చి తెగులు నియంత్రణ మిషన్**ను ప్రారంభించి, కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాం.
- మేము చటపటా మిర్చి అనబడే **వరంగల్ తేజ మిర్చి**కి జీఐ ట్యాగ్ కోసం కృషి చేస్తాం.



## వ్యవసాయానికి అదనపు విలువ జోడింపు

- మేము నిజామాబాద్, జగిత్యాల, మెదక్‌లలో మూతపడిన **నిజాం షుగర్ ఫ్యాక్టరీలను** తిరిగి తెరిపిస్తాం మరియు 3 అనుబంధ **ఇథనాల్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటును** సులభతరం చేస్తాం.
- మేము వరంగల్‌లో మిర్చి, ఆదిలాబాద్‌లో సోయాబీన్ మరియు రంగారెడ్డిలో కూరగాయలు & పండ్ల కోసం 3 జిల్లాల్లో కొత్తగా **3 మెగా ఫుడ్ పార్కులను** ఏర్పాటు చేస్తాం.
- మేము నాగర్‌కర్నూల్, మంచిర్యాల మరియు జగిత్యాల జిల్లాల్లో **3 మ్యాంగో ఫుడ్ చైన్ క్లస్టర్‌లను** అభివృద్ధి చేస్తాం.
- మేము 5 ఏళ్లలో **వ్యవసాయ ఎగుమతులను** రెట్టింపు చేసేందుకు **తెలంగాణ వ్యవసాయ ఎగుమతి విధానం** కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తాం.

## హార్టికల్చర్, సెరికల్చర్, ఫ్లోరికల్చర్ మరియు ఎపికల్చర్లపై ప్రత్యేక దృష్టి

- మేము తెలంగాణలో హార్టికల్చర్ ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు **హార్టికల్చర్ కార్యాచరణ ప్రణాళికను** రూపొందిస్తాం.
- మేము **వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌లో** భాగంగా గుర్తించిన పంటల కోసం **33 హార్టికల్చర్ క్లస్టర్లను** ఏర్పాటు చేస్తాం.
- మేము ప్రతి గ్రామ పంచాయితీ నుండి సమీప పట్టణ మార్కెట్‌లకు హార్టికల్చర్ ఉత్పత్తుల రవాణాను సులభతరం చేయడానికి ప్రత్యేక ఫీడర్ బస్సులు, **రైతు వాహనాలను** ప్రవేశపెడతాం.
- మేము తెలంగాణ వార్షిక పట్టు ఉత్పత్తిని ప్రస్తుతం ఉన్న 500 MT నుండి 1,000 MTకి రెట్టింపు చేసేందుకు సమగ్రమైన సెరికల్చర్ విధానం '**తెలంగాణ సిల్క్ సమగ్ర**'ను ప్రారంభిస్తాం.
- మేము నేషనల్ బీకీపింగ్ అండ్ హనీ మిషన్ లో భాగంగా సామర్థ్య పెంపు మరియు తేనె తయారీ శిక్షణ కోసం **100% వరకు సబ్సిడీ** అందిస్తాం మరియు వికారాబాద్, ఆదిలాబాద్ మరియు నల్గొండ జిల్లాల్లో **హనీ కారిడార్లను** కూడా అభివృద్ధి చేస్తాం.
- మేము **₹200 కోట్లతో మిషన్ బతుకమ్మను** ప్రారంభించడం ద్వారా తెలంగాణలో పూల సాగును రెట్టింపు చేసి, రైతుల ఆదాయ మార్గాలను పెంచుతాం.
- మేము రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, ఖమ్మంలలో **ఫ్లవర్ ప్రాసెసింగ్ సెంటర్లను** ఏర్పాటు చేసి పూల ఆధారిత ఉత్పత్తుల మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం.



## పాడి పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ

- మేము పశువుల పెంపకం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు **తెలంగాణ లైవ్‌స్టాక్ పాలసీ 2024ని** ప్రారంభిస్తాం.
- మేము పశువులకు జీవిత బీమా కల్పించేందుకు **పశు బీమా పథకం** ప్రారంభిస్తాం.
- మేము **పశు ఆధార్ కార్డు** ప్రవేశపెట్టడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని సమర్థవంతంగా పర్యవేక్షిస్తాం.
- మేము రైతులకు **డెయిరీ ప్రోత్సాహక బకాయిలన్నీ** మా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో విడుదల చేస్తాం.
- మేము **విజయ డెయిరీ అభివృద్ధి ప్రణాళికను** రూపొందిస్తాం.
  - ♦ మేము గ్రామ పంచాయతీ స్థాయిలో **పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు** చేస్తాం.
  - ♦ మేము మార్కెట్ మరియు రుణ సౌకర్యాలను సులభంగా పొందడానికి **పాల సహకార సంఘాలలో ప్రతి పాడి రైతు సభ్యత్వం** పొందేలా కృషి చేస్తాం.
  - ♦ మేము **1,200 కొత్త విజయ డెయిరీ అవుట్‌లెట్లను** ఏర్పాటు చేయడం ద్వారా విజయ మిల్క్ బ్రాండ్‌కు ప్రచారం కల్పించడంతో పాటు యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తాం.
- మేము **పశు గ్రాస కర్మాగారాల** ఏర్పాటుకు **50% పెట్టుబడి రాయితీ (₹50 లక్షల వరకు)** అందిస్తాం.
- మేము గ్రామాల్లో **పౌల్ట్రీఫారమ్‌లను** ఏర్పాటు చేయడానికి SHGలు మరియు F P O లకు **50% పెట్టుబడి రాయితీ (₹25 లక్షల వరకు)** అందిస్తాం.
- మేము **ప్రతి మండలంలో ఒక వెటర్నరీ క్లినిక్‌ని ఏర్పాటు** చేసి, జంతువులకు వైద్య సేవలు సదా అందుబాటులో ఉండేలా కృషి చేస్తాం.

## సముద్రేతర నీలి విప్లవానికి ప్రోత్సాహం

- మేము మత్స్యకారులందరికీ **₹1 లక్ష వరకు** రుణాలను ఇవ్వడానికి **మత్స్యకార క్రెడిట్ కార్డులను** అందిస్తాం.
- మేము మత్స్యకారులందరికీ **₹10 లక్షల వరకు** ప్రమాద బీమా కల్పించేందుకు **తెలంగాణ మత్స్యకార బీమాను** ప్రారంభిస్తాం.
- మేము మత్స్యకారులందరి సమగ్ర సంక్షేమం కోసం **తెలంగాణ మత్స్యకార సంక్షేమ బోర్డును** ఏర్పాటు చేస్తాం.
- మేము తెలంగాణను భారతదేశ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కృష్ణా మరియు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ యూనిట్లతో కూడిన

**10 ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ క్లస్టర్‌లను** ఏర్పాటు చేస్తాం.

- మేము మత్స్యకారులకు పడవలు, వలలు, గేర్లు, పంపులు వంటి **ఫిషింగ్ పరికరాల కొనుగోలుపై** కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా **20% సబ్సిడీ** అందిస్తాం.

## సుస్థిరమైన వ్యవసాయ ఎకో సిస్టమ్

- మేము రసాయన రహిత వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి మరియు ప్రోత్సహించడానికి **తెలంగాణ సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని** ప్రారంభిస్తాము.
- మేము సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు పరంపరాగత్ కృషి వికాస్ యోజనలో భాగంగా 3 సంవత్సరాలలో **హెక్టారుకు ₹30,000** అందజేస్తాము.
- మేము ప్రతి రైతు బజార్‌లో ప్రత్యేక **సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను** ఏర్పాటు చేస్తాము.



## సమర్థవంతమైన నీటిపారుదల వ్యవస్థ నిర్మాణం

- మేము **కాకతీయ గణపతి దేవ సాగునీటి ప్రణాళికను** రూపొందించడం ద్వారా సమర్థవంతమైన నీటి నిల్వ, పంపిణీ మరియు భూగర్భజల పునరుద్ధరణ కోసం సమగ్ర నీటి నిర్వహణ విధానాన్ని తీసుకువస్తాం.
- మేము గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి **అమృత సంగమం ప్రణాళికను** రూపొందిస్తాం.
- మేము పెండింగ్‌లో ఉన్న **భారీ నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ** యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తాం.
- మేము **దక్షిణ తెలంగాణకు సాగునీరు** అందించడం కోసం పాలమూరు ఎత్తిపోతల పథకం, జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మరియు కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు **జోగులాంబ ఇరిగేషన్ మిషన్** ప్రారంభిస్తాం.
- మేము **ఉత్తర తెలంగాణకు సాగునీరు** అందించడం కోసం చనాకా కొరాటా ప్రాజెక్టు, పెద్దవాగు ప్రాజెక్టు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు **కొమరం భీమ్ ఇరిగేషన్ మిషన్** ప్రారంభిస్తాం.
- మేము **తూర్పు తెలంగాణకు సాగునీరు** అందించడం కోసం డిండి ఎత్తిపోతల పథకం, సీతా రామ ఎత్తిపోతల పథకం మరియు శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ (SRSP) స్టేజ్ 2ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు **భద్రాద్రి రామ ఇరిగేషన్ మిషన్** ప్రారంభిస్తాం.
- మేము **33 కొత్త అమృత సరోవరాలను** నిర్మించడానికి '**మిషన్ అమృత సరోవరం**' ప్రారంభిస్తాం మరియు పెండింగ్‌లో ఉన్న **25,000 చెరువుల మరమ్మతులు-పునరుద్ధరణ-పునరుజ్జీవంతో** మరో 5 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పిస్తాం.
- మేము **₹2,500 కోట్ల** నిధుల కేటాయింపుతో అదనంగా **25 లక్షల ఎకరాల విత్తనం** నాటిన నికర విస్తీర్ణాన్ని మైక్రో ఇరిగేషన్ కిందకు తీసుకురావడానికి **మైక్రో ఇరిగేషన్ మిషన్‌**ను ప్రారంభిస్తాం.





# సుశిక్షిత యువత

ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలు అర్పించిన తెలంగాణ యువత రాబోవు భావి తరాల కోసం ఆత్మగౌరవ స్ఫూర్తిని అందించారు. ఒక నిర్మాణాత్మకమైన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ద్వారా, ప్రతి ఇంటికి ఉపాధి అవకాశాలు మరియు రాబోయే కాలంలో ప్రపంచ స్థాయి విద్యావకాశాలను సులభతరం చేయడం ద్వారా, అమరవీరుల **"సకల జనుల సౌభాగ్య తెలంగాణ లో సుశిక్షిత యువత"** ఆకాంక్షలను గౌరవిస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము.

## సమానమైన, సమర్థవంతమైన మరియు వేగవంతమైన ప్రభుత్వ నియామకం

- మేము వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు మరియు కార్యాలయాలలో అన్ని **ఖాళీలను న్యాయబద్ధంగా మరియు పారదర్శకంగా** భర్తీ చేస్తాం.
- మేము **ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్**ను విడుదల చేసి, నోటిఫికేషన్ వెలువడిన 100 రోజుల్లో నియామక ప్రక్రియను పూర్తి చేయడానికి కావలసిన మార్గదర్శకాలతో కూడిన **ప్రభుత్వ కొలువుల బిల్లు**ను ప్రవేశపెడతాం.
- మేము ప్రభుత్వ నియామకాలను సమర్థవంతంగా, పారదర్శకంగా, వేగంగా నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తరహాలో **తెలంగాణ ట్రాన్స్‌పరెంట్ టెస్టింగ్ ఏజెన్సీ**ని ఏర్పాటు చేస్తాం.

## ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం

- మేము **ప్రతి ఇంటి నుండి కనీసం ఒకరికి ఉపాధి లేదా స్వయం ఉపాధి అవకాశాలు** కల్పిస్తాం.
- మేము **సీఎం శిక్షణ సంపాదన (ఎర్నింగ్ వైల్ లర్నింగ్) పథకం** కింద యువతకు ఉద్యోగ శిక్షణను అందించడం కోసం, నెలకు ₹10,000 వరకు నెలవారీ స్టైఫండ్‌తో సపోర్ట్ చేస్తాం.
- మేము వ్యాపార కార్యకలాపాల్లో అడుగుపెట్టాలని ఆసక్తి ఉన్న యువతకు పెట్టుబడి సాయంగా ₹10 లక్షల వరకు తాకట్టులేని రుణాలను అందజేయడానికి **యువ ఉపాధి వ్యాపార ఆర్థిక (YUVA) సహకారం**ను ప్రారంభిస్తాం.
- మేము ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ మరియు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను అందించడం ద్వారా మన తెలంగాణ యువతను విదేశీ ఉద్యోగాలకు సిద్ధం చేయడానికి **తెలంగాణ గ్లోబల్ సిటిజన్ ఇనిషియేటివ్**ను ప్రారంభిస్తాం.
- మేము ప్రధానమంత్రి రోజ్‌గార్ మేళా తరహాలో అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా **సీఎం ఉద్యోగ మేళా** నిర్వహిస్తాం.
- మేము ఉపాధి సంబంధిత గైడెన్స్ ఇవ్వడానికి అన్ని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ సెంటర్‌లను **సీఎం మోడల్ కెరీర్ సెంటర్‌లు**గా ఆధునీకరిస్తాం.
- మేము యువతలో వ్యాపార దృక్పథం పెంపొందించేందుకు తెలంగాణలోని అన్ని ప్రధాన పట్టణ ప్రాంతాలలో **కో-వర్కింగ్ స్పేస్‌లను** ప్రోత్సహిస్తాం.

## విద్యలో అంతరాన్ని తగ్గించడం

- మేము విద్యార్థులందరికీ అత్యాధునిక సౌకర్యాలు కల్పించడం కోసం జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా విద్యారంగంపై ఖర్చును **G S D P లో ప్రస్తుతం ఉన్న 1% నుండి 4%కు** పెంచుతాం.
- మేము **విద్యకు చేయూత పథకం** ద్వారా బలహీన వర్గాలకు చెందిన ఉన్నత పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు **ఉచిత ల్యాప్‌టాప్‌లు** అందజేస్తాం.
- మేము 8వ తరగతి వరకు ప్రభుత్వ విద్యార్థులందరికీ చిరుధాన్యాలతో కూడిన ఉచిత అల్పాహారాన్ని అందించడానికి **పరిపుష్ఠ భోజన పథకం** ప్రవేశపెడతాం మరియు **మధ్యాహ్న భోజనంలో** భాగంగా బలవర్ధకమైన అన్నం, రాగి అంబలి, మరియు పల్లీ చిక్కీ సహా పోషక సహిత ఆహారాన్ని అందిస్తాం.
- మేము వయోజన విద్యా కార్యక్రమాలపై దృష్టి సారించడం ద్వారా రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 90% అక్షరాస్యత రేటును సాధించడానికి **తెలంగాణ అక్షరాస్యత మిషన్‌ను** ప్రారంభిస్తాం.
- మేము **ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని** అమలు చేయడం ద్వారా ప్రభుత్వం ఏర్పడిన 60 రోజుల్లో సమాజంలోని బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సిన **₹5,000 కోట్ల బకాయిలు మరియు స్కాలర్‌షిప్‌లను** విడుదల చేస్తాం.
- మేము పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం **100 సీఎం లైబ్రరీలను** ఏర్పాటు చేయడం ద్వారా పోటీ పరీక్షల కోసం అన్ని సంబంధిత స్టడీ మెటీరియల్ సహా రీడింగ్ రూమ్, ఉచిత హై-స్పీడ్ ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.
- మేము దేశాభివృద్ధి కోసం కృషి చేసేలా విద్యార్థులను ప్రోత్సహించడం కోసం **నేషన్ బిల్డింగ్ కరిక్యులమ్‌ను** ప్రవేశపెడతాం.



## విద్య మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం

- మేము **₹15,000 కోట్లతో విద్యా వాగ్దేవి నిధి ఏర్పాటు** చేసి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను పునరుద్ధరిస్తాం.

### పాఠశాల విద్య మౌలిక సదుపాయాలు

- మేము ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక సౌకర్యాలు మరియు పటిష్టమైన మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం **₹9,000 కోట్లు కేటాయించి, ఆపరేషన్ పాఠశాలను** ప్రారంభిస్తాం.
- మేము **PM SHRI** పథకంలో భాగంగా **ప్రతి మండలంలో ఒక పాఠశాలను** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తాం.
- మేము ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ మరియు యూనిఫాంల కొనుగోలులో వారికి సహాయం చేయడం కోసం **సీఎం విద్యార్థి చేయూత** ప్రారంభించి, **సంవత్సరానికి ₹1,200** అందజేస్తాము.



- మేము 2026 నాటికి **ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయాన్ని** నెలకొల్పడంలో కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తాం.

### ఉన్నత విద్య మౌలిక సదుపాయాల పునరుద్ధరణ

- మేము **₹3,000 కోట్ల బడ్జెట్‌తో ప్రొఫెసర్ రామ్ రెడ్డి ఉన్నత విద్యా మిషన్** రూపొందించి, ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకువస్తాం.
- మేము **తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (TIAT)** అనే **నాలుగు కొత్త ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను ఏర్పాటు** చేసి, వాటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్స్, బయోటెక్నాలజీ మరియు క్వాంటం టెక్నాలజీ రంగాల్లో అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం.
- మేము **₹1,000 కోట్ల నిధులను కేటాయించి** కాకతీయ మరియు ఉస్మానియా యూనివర్శిటీలను అభివృద్ధి చేసి, వాటిని **NIRF ర్యాంకింగ్స్‌లో** మొదటి 10 స్థానాల్లోకి చేరేలా మరియు **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ హోదా** లభించేలా ప్రయత్నిస్తాం.
- మేము ప్రతిష్టాత్మక విదేశీ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు **₹25 లక్షల వరకు తాకట్టు లేని రుణాలను** అందజేయడం కోసం **తెలంగాణ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీమ్‌ను** ప్రారంభిస్తాం.

- మేము అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు **₹10 లక్షల వరకు** తక్కువ వడ్డీతో ఉన్నత విద్యా రుణాలను అందించడం కోసం **CV రామన్ ఉన్నత విద్యా సహాయ కార్యక్రమాన్ని** ప్రారంభిస్తాం.
- మేము **ప్రముఖ విదేశీ వర్సిటీలు** తెలంగాణలో తమ క్యాంపస్‌లు ప్రారంభించేలా **ప్రోత్సాహకాలు** మరియు **ప్రభుత్వ సహాయాన్ని** అందిస్తాం.

## వొకేషనల్ విద్యపై దృష్టి

- మేము యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పించేందుకు **₹1,000 కోట్ల బడ్జెట్‌తో వొకేషనల్ ఎడ్యుకేషన్ మిషన్‌ను** ప్రారంభిస్తాం.
- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో అత్యాధునిక స్కిల్ సెంటర్లైన **100 కొత్త ప్రధానమంత్రి కౌశల్ వికాస్ కేంద్రాలను** ఏర్పాటుచేస్తాం.
- మేము **తెలంగాణ ఇండస్ట్రీ - స్కిల్ మ్యాప్‌ను** రూపొందించి, పరిశ్రమ నైపుణ్య డిమాండ్‌ను తీర్చడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తాం.
- మేము **వన్ మండల్ వన్ ఐటీఐ** పథకంలో భాగంగా **ప్రతి మండలంలో ఐటీఐని** ఏర్పాటు చేస్తాం.

## ఉపాధ్యాయ సాధికారత

- మేము ఉపాధ్యాయుల నియామకాలు, ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు, మరియు ట్రైనింగ్ క్రమబద్ధీకరించే లక్ష్యంతో **సర్వేపల్లి రాధాకృష్ణన్ సమగ్ర ఉపాధ్యాయ ప్రణాళికను** ప్రారంభిస్తాం.
- మేము **DSC (డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ)** డ్రైవ్‌ను నిర్వహించి, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు ఉండేలా **20,000 మందికి పైగా** ఉపాధ్యాయులను నియమిస్తాం.
- మేము బోధనా నైపుణ్యాలు మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం **నిష్ఠ (NISHTHA)**లో భాగంగా **1.4 లక్షల మంది ఉపాధ్యాయులకు** అధునాతన శిక్షణను అందిస్తాం.
- మేము **పాఠశాలలు మరియు ఉన్నత విద్యా సంస్థల మెరుగైన నిర్వహణ కోసం,** పాఠశాల పరిపాలన విభాగం మరియు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌ల నియామకాలను సకాలంలో పారదర్శకంగా పూర్తి చేసేందుకు నియామక ప్రక్రియను రూపొందించి, వ్యవస్థను బలోపేతం చేస్తాం.

## క్రీడల్లో అగ్రగామి

- మేము క్రీడల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు మరియు గ్రామ స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం **తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2024ను** ప్రవేశపెడతాం.
- మేము క్రీడాకారుల కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడానికి **ఐదు అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను** నిర్మిస్తాం:
  - ♦ వరంగల్‌లో పుల్లెల గోపీచంద్ స్టేట్ బ్యాడ్మింటన్ అకాడమీ.
  - ♦ హైదరాబాద్‌లో మిథాలీ రాజ్ స్టేట్ క్రికెట్ అకాడమీ.
  - ♦ కరీంనగర్‌లో ముఖేష్ కుమార్ స్టేట్ హాకీ అకాడమీ.
  - ♦ ఆదిలాబాద్‌లో పిటీ ఉష రాష్ట్ర అథ్లెటిక్స్ అకాడమీ.
  - ♦ నల్గొండలో సునీల్ ఛెత్రి ఫుట్‌బాల్ అకాడమీ.
- మేము 2028 నాటికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని ఐదు రెట్లు పెంచడం కోసం **తెలంగాణ ఒలింపిక్స్ గోల్డ్ క్వెస్ట్ మిషన్‌ను** ప్రారంభిస్తాం.
- మేము ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం **సమగ్ర క్రీడా నిధి ద్వారా ₹100 కోట్ల వరకు ప్రత్యేక నిధి** అందిస్తాము.
- మేము ప్రతి ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలో **క్రీడా ఉపాధ్యాయులను నియమిస్తాం.**
- మేము ఖేలో ఇండియా తరహాలో ఏటా **ఖేలో తెలంగాణ** నిర్వహించడం ద్వారా **క్రీడా సంస్కృతిని పునరుద్ధరిస్తాం.**
- మేము కబడ్డీ, ఖో-ఖో మొదలైన **సంప్రదాయ క్రీడలను పునరుద్ధరించడానికి ₹10 కోట్ల నిధులను కేటాయిస్తాం.**
- మేము రాష్ట్రంలో గుర్తింపు **పొందిన క్రీడాకారులకు గౌరవప్రదమైన ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు** ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తాం.






# సంపూర్ణ ఆరోగ్యం

మేము "సకల జనుల సౌభాగ్య తెలంగాణలో సంపూర్ణ ఆరోగ్యం" అనే నినాదంతో, పౌరులందరికీ ఆరోగ్య బీమా, ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలు మరియు ఉత్తమ వైద్య నిపుణుల సేవలను అందించడానికి 2030 నాటికి ఆరోగ్య రంగ కేటాయింపులను సంవత్సరానికి ₹20,000 కోట్లకు పెంచడానికి కట్టుబడి ఉన్నాం.

- మేము ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలను అందించడానికి 2030 నాటికి బడ్జెట్ కేటాయింపుల్లో ఆరోగ్య రంగానికి రాష్ట్ర **GDPలో ప్రస్తుతం ఉన్న 0.7% నుండి 3%కి** పెంచడానికి కట్టుబడి ఉన్నాం.

## అందరికీ నాణ్యమైన ఉచిత వైద్య సేవలు

- మేము **ఆయుష్మాన్ భారత్** లబ్ధిదారులకు **₹5 లక్షలకు మించిన** వైద్య ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కవర్ చేస్తాం.
- మేము ప్రతి ఒక్కరికీ మందులను చవకగా అందించడానికి ప్రతి మండలంలో ఒక '**జన ఔషధీ కేంద్రం**'ని ఏర్పాటు చేస్తాం.
- మేము బలహీన వర్గాలకు చెందిన అన్ని కుటుంబాలకు **ఉచిత వైద్య పరీక్ష సేవలు** అందించడానికి '**ఆరోగ్య భద్రత పథకం**'ని ప్రారంభిస్తాం.
- మేము **ప్రతి ఒక్కరికీ ఉచిత డయాలసిస్** సేవలను అందించడం కోసం అన్ని మండలాల్లో **ప్రత్యేక డయాలసిస్ కేంద్రాలను** ఏర్పాటు చేస్తాం.
- మేము అరుదైన వ్యాధులతో బాధపడేవారికి **₹20 లక్షల వరకు** ఆర్థిక సహాయాన్ని '**రాష్ట్రీయ ఆరోగ్య నిధి**' ద్వారా అందిస్తాం.

## వైద్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం

- మేము **₹20,000 కోట్ల పెట్టుబడితో** అందరికీ వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి '**తెలంగాణ ధన్వంతరి మిషన్ 2030**'ని ప్రారంభించడం ద్వారా పటిష్టమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.
- మేము AIIMS తరహాలో **4 కొత్త TIMS (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఆదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ మరియు మెదక్‌లలో ఏర్పాటు చేస్తాం.
- మేము **₹1,000 కోట్ల బడ్జెట్ కేటాయించి,** నిర్లక్ష్యం చేయబడిన గాంధీ, ఉస్మానియా, ఫీవర్ మరియు నీలోఫర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను పునరుద్ధరిస్తాం.
- మేము '**వన్ డిస్ట్రిక్ట్ వన్ నర్సింగ్ కాలేజ్**' పథకాన్ని ప్రారంభించి **ప్రతి జిల్లాలో ఒక నర్సింగ్ కాలేజ్‌ను** ఏర్పాటుచేస్తాం.
- మేము ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్యను ప్రస్తుతం ఉన్న **25,000 నుంచి 50,000కి** 2030 నాటికి రెట్టింపు చేస్తాం.
- మేము **250 PHCలు, 150 CHCలు మరియు 150 సబ్ సెంటర్లను** 2028 నాటికి కొత్తగా ఏర్పాటు చేస్తాం మరియు అన్ని ప్రభుత్వ వైద్య కేంద్రాలలో ఉన్న సౌకర్యాలను కూడా ఆధునీకరిస్తాం.

- మేము ప్రతి జిల్లాలో ఒక **500 పడకల జిల్లా ఆసుపత్రిని ఏర్పాటు** చేస్తాం మరియు ప్రస్తుతం ఉన్న అన్ని జిల్లా ఆసుపత్రులను భారతీయ ప్రజారోగ్య ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేస్తాం.
- మేము అత్యవసర వైద్య చికిత్సల కోసం రక్తం సదా అందుబాటులో ఉంచడానికి **ప్రతి మండలంలో ఒక బ్లడ్ బ్యాంక్‌ని** ఏర్పాటుచేస్తాం.
- మేము రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించడానికి **ఆరోగ్య మిత్రల పేరిట 500 మొబైల్ మెడికల్ యూనిట్ల** సముదాయాన్ని ప్రారంభిస్తాం.
- మేము **ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం** అందించేందుకు ప్రతి మండలంలో ప్రధాన రహదారుల వద్ద **ట్రామా సెంటర్లను** ఏర్పాటు చేస్తాం.

## మానవ వనరులను పెంపొందించడం

- మేము ఆరోగ్య శాఖలో **15,000 ఖాళీలను** పునరుద్ధరింపబడిన **మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు** ద్వారా మా ప్రభుత్వం ఏర్పాటైన 1 సంవత్సరం లోపు భర్తీ చేస్తాం.
- మేము రాష్ట్రంలో **మెడికల్ సీట్ల సంఖ్యను** 2025 నాటికి **రెట్టింపు** చేస్తాం.



## ప్రివెంటివ్ హెల్త్ కేర్

- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో, క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్ లోని **MNJ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ & RCC** మరియు వరంగల్‌లోని **కాకతీయ మెడికల్ కాలేజీలను** అప్‌గ్రేడ్ చేస్తాం.
- మేము వైద్య ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం కార్డియాలజీ, న్యూరాలజీ, ఇమ్యునాలజీ, జెరోంటాలజీ మరియు ఇన్ఫెక్షియస్ డిసీజెస్ రంగాలకు సంబంధించి **5 ప్రత్యేక వైద్య పరిశోధనా సంస్థలను ఏర్పాటు** చేస్తాం.
- మేము **₹100 కోట్లతో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఆధునీకరణ** ద్వారా నాణ్యమైన మానసిక ఆరోగ్య సేవలను అందిస్తాం.
- మేము వైద్య సేవల్లో భాగంగా అపాయింట్‌మెంట్‌లు, మెడికల్ హిస్టరీ మరియు డయాగ్నస్టిక్ రిపోర్టుల కోసం ప్రతి పౌరునికి **ప్రత్యేకమైన హెల్త్ I D** ని కేటాయించడానికి ఒక ప్రత్యేక వేదిక **'హెల్త్ స్టాక్'**ను రూపొందిస్తాం.
- మేము తెలంగాణలో పెరుగుతున్న గుండెపోటులను ఎదుర్కోవడానికి పోలీసు సిబ్బంది, హోంగార్డులు, కళాశాల విద్యార్థులు మరియు ఇతర వాలంటీర్లకు **CPR శిక్షణ** అందిస్తాం.

## టీకా, నివారణ మరియు వ్యాధుల నిర్మూలన పట్ల నిబద్ధత

- మేము టీబీ, మీజిల్స్, హెపటైటిస్ మొదలైన నివారించదగిన వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికి **100% టీకా కవరేజీ అందించే 'మిషన్ ఇంద్రధనుష్'** ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.
- మేము డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలైన సీజనల్ **వ్యాధుల నివారణ మరియు చికిత్స కోసం ప్రత్యేక ప్రణాళికను** ప్రవేశపెడతాం.
- మేము తెలంగాణలో 2025 నాటికి **టీబీని నిర్మూలిస్తాం** మరియు టీబీ రోగులకు **ప్రతి నెల ₹1,000** ఆర్థిక సాయం కూడా అందిస్తాం.





# స్త్రీ సాధికారత

మహిళా సాధికారతతోనే ఒక సుసంపన్న రాష్ట్రాన్ని నిర్మించగలుగుతాం. వేలాది మహిళల త్యాగాల ఫలితంగానే తెలంగాణ సాకారమైంది. **"సకల జనుల సౌభాగ్య తెలంగాణలో స్త్రీభాగ్యం"** సాకారమయ్యేలా, వనరులు మరియు అవకాశాలకు మధ్య వారధిని నిర్మించి, విద్య, ఆరోగ్యం, ఉపాధి, రుణాలు పొందే మార్గాలను పెంచడం మరియు మహిళల భద్రతా వలయాన్ని బలోపేతం చేయడం ద్వారా మహిళా సాధికారత సాకారమయ్యే భవిష్యత్తు అందిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

## నారీశక్తి వందనం

- మేము తెలంగాణలో **జెండర్ బడ్జెట్ స్టేట్‌మెంట్ ఫర్ వుమెన్ అమలు** చేసి బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి నిధులు పెంచేందుకు ప్రాధాన్యత కల్పిస్తాం.
- మేము బలహీన వర్గాలకు చెందిన మహిళలందరికీ **₹450కే గ్యాస్ సిలిండర్లు** అందజేస్తాం.
- మేము **మహిళలకు 33% రిజర్వేషన్లు అమలుచేయడం** ద్వారా చట్టసభల్లో మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అవకాశాలు పెంచుతాం. అన్ని ప్రభుత్వ పదవుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేలా సమగ్రమైన రోడ్‌మ్యాప్‌ను కూడా రూపొందిస్తాం.

## మహిళా విద్యకు పునరుత్తేజం

- మేము **దుర్గాబాయి దేశ్‌ముఖ్ పథకం** ప్రారంభించి బలహీన వర్గాలకు చెందిన ఆడబిడ్డలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత మరియు నాణ్యమైన విద్యను అందిస్తాము.
- మేము మహిళా సాధికారత కోసం **ఆడబిడ్డ పథకం** ప్రారంభించి ఆడబిడ్డల చదువు కోసం **₹2,00,000 వరకు** ఆర్థిక సాయంగా బిడ్డ పుట్టిన నాటి నుండి 21 ఏళ్లు నిండేవరకు విడతల వారీగా అందిస్తాం. ఆడపిల్లలు అందుకునే మొత్తం
  - 6వ తరగతిలో **₹6,000**
  - 8వ తరగతిలో **₹8,000**
  - 10వ తరగతిలో **₹10,000**
  - 11వ తరగతిలో **₹12,000**
  - 12వ తరగతిలో **₹14,000**
  - గ్రాడ్యుయేషన్ మరియ వృత్తి విద్యా కోర్సుల్లోని మొదటి మరియు ఆఖరి సంవత్సరాల్లోని విద్యార్థినులకు రెండు విడతల్లో మొత్తంగా **₹50,000**
  - 21 ఏళ్లు వయసు వచ్చాక **₹1,00,000**
- మేము 12వ తరగతిలో ప్రతిభ కనబరిచిన ఆడబిడ్డలకు **ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్లను** అందించేందుకు **సరస్వతి సారథి పథకం** ప్రారంభిస్తాం.
- మేము మహిళా యూనివర్సిటీని **రాణి రుద్రమదేవి మహిళా విశ్వ విద్యాలయంగా** పేరు మార్చి, **₹250 కోట్లతో** సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అందుబాటులోకి తీసుకొస్తాం.

## ఆరోగ్యవంతమైన మహిళ - ఆరోగ్యవంతమైన తెలంగాణ

- మేము **సీఎం మాతృ వందన పథకం** ప్రారంభించి, గర్భిణీలు మరియు బాలింతలకు **₹15,000 ఆర్థిక సహాయం** అందిస్తాం.
- మేము ప్రతి మహిళకు గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డ పుట్టేవరకూ **ఉచిత వైద్యం** అందించడానికి **ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌ను** తెలంగాణలో అమలు చేస్తాం.
- మేము ప్రతి జిల్లా ఆసుపత్రికి అనుబంధంగా **50 పడకలతో యశోద మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను** 2028 కల్లా ఏర్పాటుచేస్తాం.
- మేము అన్ని PHCలలో **మాతా, శిశు సంరక్షణ కోసం 24 గంటల పాటు వైద్య సేవలు** అందించేలా ఏర్పాట్లు చేస్తాం.
- మేము మహిళల్లో తొలి దశలలోనే గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించడానికి మరియు క్యాన్సర్ నివారణ కోసం మహిళలందరికీ టీకాలు అందించడానికి ప్రత్యేక నిధితో **గర్భాశయ క్యాన్సర్ నివారణ మిషన్** ప్రారంభిస్తాం.
- మేము ప్రత్యేక నిధితో **రొమ్ము క్యాన్సర్ నివారణ మిషన్** ప్రారంభించి మహిళల్లో తొలి దశలలోనే క్యాన్సర్‌ను గుర్తించి, సంపూర్ణ సంరక్షణ అందిస్తాం.
- మేము ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో **శానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు** ఏర్పాటుచేసి ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థినులు, నిర్మాణరంగ కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులకు నాప్కిన్లను ఉచితంగా అందిస్తాం.



## మహిళలకు వ్యాపారం చేయడానికి అనువైన పరిస్థితుల రూపకల్పన

- మేము మహిళా SHG (స్వయం సహాయక సంఘం)లకు సంబంధించి **₹4,000 కోట్ల వడ్డీ బకాయిలను** తొలి కేబినెట్ భేటీలోనే చెల్లిస్తాం.
- మేము S H G లోని ప్రతి మహిళ **₹1,00,000 వరకు** వడ్డీలేని రుణాలు పొందేలా **శక్తి క్రెడిట్ కార్డులను** అందిస్తాం.
- మేము మహిళా S H G లకు పెట్టుబడి సాయంగా **₹25 లక్షల వరకు తాకట్టు రహిత రుణాలు** అందించడానికి **సంగం లక్ష్మీబాయమ్మ స్త్రీ సాధికారత పథకం** ప్రారంభిస్తాం.
- మేము **5 లక్షల గ్రామీణ మహిళలను లక్షాధికారి అక్కలుగా** చేసే లక్ష్యంతో **ప్రధానమంత్రి లక్‌పతి దీదీ యోజన ద్వారా** అత్యాధునిక టెక్నాలజీలలో ఆచరణాత్మక నైపుణ్య శిక్షణ అందిస్తాం.
- మేము **మహిళా స్టార్టప్‌లకు** ప్రాధాన్యతనిస్తూ **₹10 కోట్ల వరకు** రుణసాయంతో పాటు పన్ను రాయితీలు కల్పిస్తాం.
- మేము **₹100 కోట్ల సీడ్ ఫండ్‌తో** ప్రతి జిల్లాలో **వుమెన్ స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటు** చేసి మహిళా స్టార్టప్ లకు ప్రోత్సాహం కల్పిస్తూ నెట్వర్కింగ్‌ను కూడా సులభతరం చేస్తాం.

## మహిళల భద్రత బలమైన సమాజం

- మేము **ప్రతి జిల్లాకు ఒక మహిళా పోలీస్ స్టేషన్** అలాగే ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక **మహిళా డెస్క్‌ను** ఏర్పాటుచేస్తాం.
- మేము రాష్ట్రంలోని **ప్రతి మండలంలో పింక్ పోలీస్ బూత్‌లను** బహిరంగ ప్రదేశాల్లో ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేయడం ద్వారా మహిళలపై జరిగే నేరాలపై నిఘా, స్పందన పెంచుతాం.
- మేము 5 ఏళ్లలో **25,000 మంది కొత్త మహిళా పోలీసు అధికారులను** నియమించటం ద్వారా పోలీసు శాఖలో మహిళల సంఖ్యను 33శాతానికి పెంచేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాం.
- మేము తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో **3 సంపూర్ణ మహిళా బెటాలియన్లు** - గోదావరి, కృష్ణా మరియు తుంగభద్రలను ఏర్పాటుచేస్తాం.
- మేము **33 ఫాస్ట్-ట్రాక్ కోర్టులను** ఏర్పాటుచేసి అత్యాచారం, వేధింపులు, వరకట్నం మొదలగు తీవ్ర నేరాల్లో మహిళలకు సత్వర న్యాయం జరిగేలా చూస్తాం.
- మేము వరంగల్‌లో **మహిళా సైనిక్ స్కూల్‌ను** ఏర్పాటు చేసి, సైనిక మరియు పోలీసు బలగాల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచే దిశగా బాలికలను ప్రోత్సహిస్తాం.




## మహిళా సాధికారతకు సమ్మానం

- మేము మహిళలకు సురక్షిత ప్రయాణం అందించేందుకు **షీ షటిల్స్** పేరుతో **1,000 ప్రత్యేక బస్‌లను ప్రారంభిస్తాం.**
- మేము **ప్రతి జిల్లాలో ఒక వర్కింగ్ వుమన్ హాస్టల్** నిర్మించి, ఉద్యోగులైన మహిళలకు తక్కువ ఖర్చుతో సురక్షితమైన వసతి కల్పిస్తాం.
- మేము **మిషన్ పింక్ టాయిలెట్‌**కు శ్రీకారం చుట్టి **₹1,000 కోట్ల బడ్జెట్‌తో** మహిళల కోసం **బహిరంగ ప్రదేశాల్లో 10,000 టాయిలెట్లను** నిర్మిస్తాం.





# సర్వోత్తమ మౌలిక సదుపాయాలు

భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లోని మా ప్రభుత్వాలు మౌలిక వసతుల అభివృద్ధి, కనెక్టివిటీ పెంచడం ద్వారా సామాన్యుడి జీవన విధానాన్ని మెరుగుపరుస్తూ, మౌలిక వసతుల అభివృద్ధికి తార్కాణాలుగా నిలుస్తున్నాయి. తెలంగాణలో మా లక్ష్యం కేవలం అభివృద్ధి యంత్రాన్ని ప్రారంభించడం మాత్రమే కాదు, దానిని తరతరాల భవిష్యత్తుకు భరోసా కల్పించే స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం. మౌలిక వసతుల విప్లవాన్ని తీసుకొచ్చి **"సకల జనుల తెలంగాణలో సర్వోత్తమ మౌలిక సదుపాయాలు"** నినాదాన్ని సాకారం చేస్తాం.

## సమ్మిళిత మల్టి మోడల్ కనెక్టివిటీ

- మేము **మల్టీ-మోడల్ కనెక్టివిటీ** కోసం **తెలంగాణ గతి శక్తి మాస్టర్ ప్లాన్** ప్రారంభించి, తద్వారా సమ్మిళిత మౌలిక వసతులను అభివృద్ధి చేసి, అమృతకాలంలో తెలంగాణను ముందు వరుసలో ఉంచుతాం.

## సమన్యాయంతో ప్రాంతీయ అసమానతల నిర్మూలన

- మేము **₹10,000 కోట్ల బడ్జెట్‌తో మిషన్ ప్రగతి రథాలు** ప్రారంభించి, 10 నగరాలు - వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, జహీరాబాద్, నల్గొండ, సూర్యాపేట, కామారెడ్డిని ఆధునీకరిస్తాం.
- మేము అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి **ప్రాంతీయ అభివృద్ధి బోర్డులు** ప్రారంభిస్తాం.
- మేము **₹1000 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధిని** ఏర్పాటుచేసి, **యాస్పిరేషనల్ జిల్లాలైన** కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి మరియు భద్రాద్రి కొత్తగూడెంలలో సామాజిక-ఆర్థిక ప్రగతిని సాకారం చేస్తాం.
- మేము **ఉడాన్ పథకంలో** భాగంగా **6 కొత్త ప్రాంతీయ విమానాశ్రయాలను** వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాల్లో ఏర్పాటుచేసి **2028 కల్లా ప్రారంభమయ్యేలా** కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.



## రోడ్డు కనెక్టివిటీ అభివృద్ధి

- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని నలుదిక్కులనూ చుట్టేసేలా **1,500 కి.మీల కొమురం భీం డైమండ్ ఎక్స్‌ప్రెస్ వే** నిర్మించి ఆదిలాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను 6 లేన్ల రహదారులతో అనుసంధానం చేస్తాం.
- మేము హైదరాబాద్ శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా **340 కి.మీల ఎక్స్‌ప్రెస్ మార్గంగా రీజినల్ రింగురోడ్డు** నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము 2030 నాటికి **ప్రతి జిల్లా కేంద్రాన్ని 4 లేన్ల హైవే** ద్వారా హైదరాబాద్‌కు అనుసంధానం చేసేలా చూస్తాం.



## రైల్వే కనెక్టివిటీకి ఊతం

- మేము **₹26,000 కోట్లతో** దేశంలోనే **తొలి ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టును** హైదరాబాద్‌లో నిర్మించి, శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము **T - లైన్** పేరిట హై-స్పీడ్ రైల్ కారిడార్‌ను నిర్మించి **నమో భారత్ రైలు సేవలతో** రాష్ట్రంలో అంతర్గత ప్రయాణాలను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తాం.
    - **నార్త్-సౌత్ లైన్:** ఆదిలాబాద్ - హైదరాబాద్ - కర్నూల్
    - **ఈస్ట్-వెస్ట్ లైన్ :** జహీరాబాద్ - హైదరాబాద్ - భద్రాచలం
- మేము **హైదరాబాద్ - బెంగళూరు బుల్లెట్ రైలు** సాధ్యాసాధ్యాలు పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము హైదరాబాద్ నుంచి ముంబయి, కొచ్చి, కోల్‌కతా, చెన్నై నగరాలకు **వందేభారత్ స్లీపర్ రైళ్ల** సేవలు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము **వందేభారత్ మెట్రో రైళ్లను** తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలకు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.

- మేము తెలంగాణలోని **21 రైల్వేస్టేషన్లను** అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేలా, **అమృత్ భారత్ స్టేషన్స్** కార్యక్రమం అమలుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.

## డిజిటల్ కనెక్టివిటీ విప్లవం

- మేము ఉచితంగా హై స్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు **ఫ్రీ వై-ఫై కనెక్టివిటీ జోన్లను పీఎం వాణి పథకంలో** భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామ పంచాయతీల వంటి బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేస్తాం.

## పునరుత్పాదక శక్తితో సుస్థిరత

- మేము పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని రెండింతలు చేసే లక్ష్యంతో **పునరుత్పాదక శక్తి పాలసీ 2024**కు శ్రీకారం చుడతాం.
- మేము తెలంగాణవ్యాప్తంగా **ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లను** మూడేళ్లలో 5000కు పెంచుతాం.
- మేము **సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ మరియు ఇతర పదార్థాలతో రోడ్ల నిర్మాణం** కోసం చక్రీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తాం.
- మేము విద్యుత్ పొదుపుపై దృష్టి సారించడానికి ప్రతి రేషన్ కార్డుదారునికి అత్యధిక సబ్సిడీ ధరలకు **LED బల్బులు మరియు BLDC ఫ్యాన్‌లను పంపిణీ** చేస్తాం.
- మేము **వర్చువల్ పవర్ ప్లాంట్ల** వంటి కొత్త విధానాల ద్వారా గృహాలు సోలార్ పవర్‌ను ఉత్పత్తి చేయడానికి, గ్రిడ్‌కు విక్రయించడానికి మరియు గృహ వినియోగాన్ని అఫ్‌సెట్ చేయడానికి మరియు వారి విద్యుత్ బిల్లులను తగ్గించడానికి తోడ్పడతాం.



# అమృత కాలంలో గ్రామీణ తెలంగాణ

మేము తెలంగాణ **అమృత కాల గ్రామాభివృద్ధి మిషన్** ప్రారంభించి 5 ఏళ్ళ కాలంలో ప్రతి గ్రామానికి అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తాం.

- మేము **సీఎం గ్రామ సడక్ యోజన ద్వారా 15,000 కిలోమీటర్ల** ఆల్ వెదర్ రోడ్లను నిర్మించి ప్రతి గ్రామానికి కనెక్టివిటీ పెరిగేలా భరోసా కల్పిస్తాం.
- మేము గ్రామీణ తెలంగాణలో **100% బస్ కనెక్టివిటీ** సాధించే దిశగా రవాణా సౌకర్యంలేని **1,400 గ్రామాలకు మినీ బస్, ఫీడర్ బస్‌ల వసతిని** కల్పిస్తాం.
- మేము **అటల్ జ్యోతి యోజన** ద్వారా **ప్రతి గ్రామ పంచాయతీలో సౌర విద్యుద్దీపాలు** ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
- మేము **ప్రతి గ్రామంలో 100% పక్కా డ్రైనేజీ వ్యవస్థలను** నిర్మిస్తాం.
- మేము ప్రతి గ్రామ పంచాయతీలో **ఫామ్ బయో గ్యాస్ ప్లాంట్‌లను ఏర్పాటు** చేసేందుకు, **తెలంగాణ గ్రామ గోబర్‌ధన్ పథకం** ప్రారంభించి, వాటిని మహిళా స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులతో నిర్వహిస్తాం.
- మేము ప్రతి గ్రామ పంచాయతీలో **మల్టీపర్పస్ కమ్యూనిటీ రిక్రియేషన్ కమ్ డెవలప్‌మెంట్ సెంటర్లు** ఏర్పాటు చేస్తాం.
- మేము **భారత్ నెట్ మిషన్ ద్వారా 2025 కల్లా ప్రతి గ్రామానికి హై స్పీడ్ ఇంటర్నెట్** సౌకర్యాన్ని కల్పిస్తాం.





# అమృత కాలంలో పట్టణ తెలంగాణ

మేము **తెలంగాణ అమృత కాల పట్టణాభివృద్ధి మిషన్** ప్రారంభించి
5 ఏళ్ళ కాలంలో పట్టణాల రూపురేఖలు మార్చేస్తాం.

- మేము **రీజినల్ రింగ్‌రోడ్డులో** భాగమైన సంగారెడ్డి, షాద్‌నగర్, ఆమనగల్, చౌటుప్పల్, భువనగిరి మరియు గజ్వేల్ వద్ద **6 శాటిలైట్ టౌన్‌షిప్‌లను** ఏర్పాటు చేస్తాం.
- మేము **నేచురల్ గ్యాస్ పైపు కనెక్షన్లను** అన్ని ప్రధాన పట్టణాలకు విస్తరిస్తాము.
- మేము **పీఎం ఈ-బస్ సేవ యోజన** స్ఫూర్తితో **సీఎం ఈ-బస్ సేవ** ప్రారంభించి, అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో **4,000 ఎలక్ట్రిక్ బస్సులను** ప్రారంభిస్తాం.
- మేము **ప్రతి జిల్లాలో ఒక పెద్ద బస్ డిపోను** అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరించేందుకు **వన్ డిస్ట్రిక్ట్ - వన్ బస్ పోర్ట్** ప్రారంభిస్తాం.
- మేము అన్ని మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో **100 పార్కింగ్ సముదాయాలు** చేపడతాం.
- మేము **బృందావనం పథకంలో** భాగంగా అన్ని ప్రధాన పట్టణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్‌లు, అథ్లెటిక్ ఫీల్డ్‌లు, యోగా కేంద్రాలతో కూడిన **మెగా రిక్రియేషనల్ పార్కులను** ఏర్పాటు చేస్తాం.
- మేము మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో **150 చెట్ల రామయ్య అర్బన్ ఫారెస్ట్‌లను** అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతను పెంచుతాం.
- మేము మురుగు వ్యర్థాలను 100% శుద్ధి చేసేందుకు అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో **మురుగునీటి శుద్ధి ప్లాంట్ (STP)లను ఏర్పాటు** చేస్తాం.
- మేము **తెలంగాణ వేస్ట్ టు ఎనర్జీ ప్రోగ్రామ్**ను ప్రారంభించి, అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో బయో సిఎన్‌జి (వేస్ట్ టు సిఎన్‌జి) ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తాం.
- మేము స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో అన్ని తెలంగాణ జిల్లాలను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా **తెలంగాణ పరిశుభ్రత మిషన్**ను ప్రారంభిస్తాం.



# బృహత్తర భాగ్యనగరం

**హైదరాబాద్‌ను అత్యంత నివాసయోగ్యమైన మెట్రోపాలిటన్ నగరంగా తీర్చిదిద్దుతాం.**

- మేము హైదరాబాద్ సబర్బన్ ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా మరియు సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు జాతీయ రాజధాని ప్రాంతం (NCR) తరహాలో **రాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని** ఏర్పాటు చేస్తాం.
- మేము **ప్రపంచ స్థాయి మూసీ రివర్‌ఫ్రంట్‌ను** అభివృద్ధి చేయడంతో పాటు నది శుద్ధీకరణ మరియు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ **₹5,000 కోట్ల బడ్జెట్‌తో** సబర్మతి రివర్‌ఫ్రంట్ తరహాలో **మూసీ పునరుజ్జీవన మిషన్‌**ను ప్రారంభిస్తాం.
- మేము 2027 నాటికి హైదరాబాద్‌కు వరదల నుంచి విముక్తి కల్పించే లక్ష్యంతో **భాగ్యనగర్ డ్రైనేజ్ ఆధునీకరణ ప్రణాళికను** అమలుచేస్తాం..
- మేము హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (H M D A ) పరిధిలో అక్రమణలన్నింటినీ అరికట్టేందుకు **భాగ్యనగరం భూమి మరియు చెరువుల ఆక్రమణల టాస్క్‌ఫోర్స్‌ను** ఏర్పాటు చేస్తాం.
- మేము వేగవంతమైన మరియు అవాంతరాలు లేని ప్రయాణం కోసం నగరంలో అత్యాధునిక రవాణా మౌలిక సదుపాయాలను కల్పించడానికి **భాగ్యనగరం ఫ్యూచర్ మొబిలిటీ మిషన్‌ను** ప్రారంభిస్తాము.
    - మేము **హైదరాబాద్‌ను జంక్షన్ రహిత నగరంగా** తీర్చిదిద్దేందుకు **30కి పైగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు** నిర్మిస్తాం.
    - మేము హైదరాబాద్‌లో **మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం (ఎంఎంటీఎస్)** సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు **మరో 90 కి.మీలకు** విస్తరిస్తాం.
    - మేము హైదరాబాద్‌లో **మెట్రో రైల్ కనెక్టివిటీని** రెండింతలకు పెంచేలా వాయువ్యాన పటాన్‌చెరు వరకు, దక్షిణాన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు, అలాగే పాతబస్తీ ప్రాంతానికి విస్తరిస్తాం.
    - మేము హైదరాబాద్‌లో బస్సులు, మెట్రోకు ఒకే టికెట్ విధానం ఉండేలా **ఎన్‌సీఎమ్‌సీ (నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్)** ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా **టీ- స్విఫ్ట్ కార్డ్‌లను** ప్రవేశపెడతాం.
- మేము **GHMC ఆర్థిక నిర్వహణను** సులభతరం చేయడానికి మరియు బలోపేతం చేయడానికి ఆస్తి పన్ను అసెస్మెంటును సరళీకృతం చేస్తాం.


PILOT/ TRAIN MANAGER
वंदे भारत
EXPRESS



# సమ్మిళిత అభివృద్ధి

తెలంగాణలోని ప్రతి పౌరుడూ ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించేలా సుసంపన్న, ప్రశాంత, సంక్షేమశీల రాష్ట్రంగా "**సకల జనుల సౌభాగ్య తెలంగాణలో సమ్మిళిత అభివృద్ధి**"ని మేము సాకారం చేయాలనుకుంటున్నాం. అట్టడుగు వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరి సంక్షేమం, సౌభాగ్యమే లక్ష్యంగా ఇండ్లు, నీళ్లు, విద్య, వైద్యం, ఆర్థిక అవకాశాలు అందించేందుకు కట్టుబడి ఉన్నాం. తెలంగాణలోని 21 లక్షల కుటుంబాల్లో దారిద్ర్యాన్ని పారద్రోలి, దేశంలోనే పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపేందుకు ప్రతిజ్ఞ చేస్తున్నాం.

## పేదల సంక్షేమం మరియు అభివృద్ధి

- మేము **అంత్యోదయ గృహ పథకం** ప్రారంభించి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంతింటి నిర్మాణానికి హామీ ఇస్తూ పేద, ఎస్సీ, ఎస్టీ, సంచార జాతులు, పాక్షిక సంచార జాతులు, వెనుకబడిన తరగతుల వారికి ప్లాటు కేటాయించి పీఎం ఆవాస్ యోజన అమలు చేస్తాం.
- మేము 2028 కల్లా ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని దివ్యాంగులకు సౌకర్యంగా ఉండేలా చేసేందుకు **తెలంగాణ యాక్సెసిబిలిటీ మిషన్** ప్రారంభిస్తాం.
- మేము దివ్యాంగులకు **₹25 లక్షల వరకు** తాకట్టు లేకుండా అతి తక్కువ వడ్డీతో రుణాలు అందించి వారికి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.
- మేము **జల్ జీవన్ మిషన్** ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నల్లా నీళ్లు అందించి, తెలంగాణను నిజమైన **హర్ ఘర్ జల్** రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నాం.
- మేము **₹5కే పౌష్టిక భోజనం** అందించేందుకు **1,200 దీన్ దయాళ్ క్యాంటీన్లు** ఏర్పాటుచేస్తాం.
- మేము ప్రస్తుత ప్రభుత్వ బలహీన ఆర్థిక విధానాల కారణంగా తెలంగాణలో **పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై అధ్యయనం** చేసి సామాన్యుడిపై వ్యయభారం తగ్గించడానికి సూచనలు చేయడం కోసం **నిపుణుల కమిటీని** నియమిస్తాం.
- మేము **అర్హులైన కుటుంబాలన్నింటికీ రేషన్ కార్డులు** అందజేస్తాం మరియు త్రైమాసిక ప్రాతిపదికన జాబితాను అప్డేట్ చేస్తాం.
- మేము తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు చిరుధాన్యాలు, పప్పులు, వంటనూనె మరియు చక్కెరను సబ్సిడీ ధరలకే అందించేందుకు **సీఎం అన్న పథకం** ప్రారంభిస్తాం.
- మేము వయో వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందించేందుకు **సీఎం ఇంటి-ఇంటికి రేషన్ బియ్యం పథకం** ప్రారంభిస్తాం.
- మేము చిరుద్యోగుల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరో **4 కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణం** చేపడతాం.

## సామాజికంగా వెనుకబడిన తరగతుల సాధికారత

- మేము రాజ్యాంగ విరుద్ధమైన మత ఆధారిత రిజర్వేషన్లను తొలగించి, **ఎస్టీలకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తాం,** ఓబీసీ రిజర్వేషన్లను కూడా పెంచుతాం.
- మేము కొత్తగా **100 బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ వసతి గృహాలు** నిర్మించడంతో పాటు ఇప్పటికే ఉన్నవాటిని ఆధునీకరించి అత్యుత్తమ వసతి సౌకర్యాలు కల్పిస్తాం.

- మేము జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో చదువుకునే ఎస్సీ-**ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు తెలంగాణ విద్యా భృతి పథకం** తీసుకొస్తాం.
- మేము విదేశాల్లోని ప్రముఖ యూనివర్శిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే ఎస్సీ-ఎస్టీ విద్యార్థులకు ₹50 లక్షల స్కాలర్‌షిప్ అందించేందుకు **బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్**ను తీసుకొస్తాం.
- మేము ఎస్సీ, ఎస్టీ , ఓబీసీ మరియు EWS యువతకు **పోటీ పరీక్షల కోసం ఉచితంగా కోచింగ్** అందిస్తాం.

## సమగ్ర గిరిజన సంక్షేమం

- మేము **కొమురం భీం వనబంధు కల్యాణ్ యోజన** ద్వారా గిరిజనుల కోసం ఐదేళ్లలో **₹ 1 లక్ష కోట్లు** కేటాయించి, **35 లక్షల గిరిజనుల** సమగ్ర అభివృద్ధి, అభ్యున్నతికి కృషి చేస్తాం.
- మేము తెలంగాణలో ప్రధాన తెగలు అయిన **కోయ, గోండు, బంజారాల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డులను** ఏర్పాటుచేస్తాం.
- మేము **అన్ని గిరిజన మండలాల్లో పెసా మొబిలైజర్లను** నమోదు చేయడం ద్వారా సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు, సామర్థ్య పెంపునకు కృషి చేస్తాం.
- మేము పోడు భూముల సమస్యను పరిష్కరించి **పోడు రైతులు అందరికి పట్టాలు** అందిస్తాం.
- మేము తక్కువ శాతం జనాభా కారణంగా నిర్లక్ష్యానికి గురైన **చెంచుల వంటి వెనుకబడిన ఆదివాసీ సమూహాలు నుండి ఆర్య వైశ్యుల** వరకు ఉన్న అల్పసంఖ్యాకుల ఆకాంక్షలను నెరవేరుస్తాం.

### గిరిజన యువతకు ప్రోత్సాహం

- మేము ములుగులో **సమ్మక్క, సారలమ్మ గిరిజన యూనివర్శిటీ** త్వరగా పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తాం.
- మేము **ప్రతి గిరిజన మండలంలో ఒక ఏకలవ్య పాఠశాల ఏర్పాటు** చేసేలా కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తాం.
- మేము **25 గిరిజన యువకుల శిక్షణా కేంద్రాలు ఏర్పాటు** చేసి పీఎం కౌశల్ వికాస్ యోజన స్ఫూర్తితో వృత్తి విద్య, నైపుణ్యా శిక్షణ అందిస్తాం.

### గిరిజన ఆరోగ్యం మా ప్రాధాన్యత

- మేము గిరిజన గ్రామాల ప్రజల కోసం **సకల వసతులతో కూడిన 100 పడకల ఆసుపత్రులను** దేవరకొండ (నల్గొండ), అశ్వారావుపేట్ (కొత్తగూడెం), పినపాక (కొత్తగూడెం), నేరేడిగొండ (ఆదిలాబాద్), ఖానాపూర్ (అదిలాబాద్), నారాయణ్ ఖేడ్

(సంగారెడ్డి) మరియు అంథోల్ (మెదక్)లలో ఏర్పాటుచేస్తాం.

- మేము గిరిజన జిల్లాల్లో కొత్తగా **100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు** చేసి గిరిజన ప్రాంతాల్లో పీహెచ్‌సీల కొరత తీరుస్తాం.
- మేము **50 గిరిజన ఆరోగ్య మిత్రలు** ప్రారంభించి గిరిజన ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో సంచార వైద్య కేంద్రాల ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తాం.

## గిరిజన వ్యాపారం మరియు ఉపాధి కల్పన

- మేము సుముఖంగా ఉన్న గిరిజనుల నుంచి **చిరు అటవీ ఉత్పత్తులను మద్దతు ధరకు** సేకరిస్తాం.
- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి గిరిజన ప్రాబల్యా మండలంలో ఒక **వన ధన వికాస కేంద్రం ఏర్పాటు** చేస్తాం.
- మేము ప్రతి గిరిజన ప్రాబల్యా మండలంలో ఒక **చిరు అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్** సెంటర్ ఏర్పాటుచేస్తాం.

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ

- మేము గిరిజన కళలు, సంస్కృతులు మరియు భాషల పరిరక్షణ, అభివృద్ధి కోసం తెలంగాణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో **సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రైబల్ స్టడీస్‌**ను ఏర్పాటుచేస్తాం.
- మేము కోయ చిత్రకళలు, నాయక్‌పోడ్ చిత్రకళలు మరియు బంజారా సూదికళకు **జీఐ సర్టిఫికేషన్** తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం.
- మేము సామాజిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను సులభతరం చేయడం కోసం అన్ని గిరిజన ప్రాబల్యం గల మండలాల్లో ఆధునిక సౌకర్యాలతో **రాంజీ గోండ్ గిరిజన భవనాలను ఏర్పాటు చేస్తాం.**

## దళితుల సంక్షేమం

- మేము **షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణకు** కట్టుబడి ఉన్నాము మరియు ఉప వర్గీకరణకు చట్టపరమైన అడ్డంకులు లేకుండా చూస్తాం.
- మేము వచ్చే 5 ఏళ్లలో **ఎస్సీ సబ్ ప్లాన్ కింద ₹1.5 లక్షల కోట్లు** కేటాయించి, తెలంగాణలోని 60 లక్షల ఎస్సీల సమగ్ర అభివృద్ధి, అభ్యున్నతికి పాటుపడతాం.
- మేము **మాల మరియు మాదిగ వర్గాల** కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేస్తాం.
- మేము ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఓబీసీ సర్టిఫికెట్లు అందుకుంటున్న **మాదాసి కురువ వర్గానికి ఎస్సీ సర్టిఫికెట్లు** మంజూరు చేస్తాం.
- మేము యువతకు విద్య, వ్యాపార అవసరాలకై నిరాటంకంగా రుణాలు

అందించేందుకు ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ₹1,000 కోట్లు కేటాయిస్తాం.



## ఓబీసీ సంక్షేమం

- **మేము వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిని తెలంగాణ ముఖ్యమంత్రిగా చేస్తాం.**
- మేము వెనుకబడిన తరగతుల సమగ్ర అభ్యున్నతి మరియు అభివృద్ధి కోసం **₹1 లక్ష కోట్లతో ప్రత్యేక బీసీ అభివృద్ధి నిధిని** ఏర్పాటు చేస్తాం.
- మేము **పీఎం విశ్వకర్మ పథకం** అమలు చేసి, చేతివృత్తుల వారికి **₹15,000 ఆర్థిక సాయం అందించడం** ద్వారా వారు అత్యాధునిక పనిముట్లు కొనుగోలు చేసేందుకు సహకరిస్తాం.
- మేము **విశ్వకర్మ సంక్షేమ బోర్డు** ఏర్పాటు చేయడం ద్వారా 25 లక్షల చేతివృత్తుల వారి అభివృద్ధి, సాధికారతకు పాటుపడతాం.
- మేము బీసీల విద్య, వ్యాపార అవసరాల కోసం తక్కువ వడ్డీకే రుణాలు అందించేందుకు **బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ₹3,000 కోట్లు** కేటాయిస్తాం.
- మేము అత్యంత వెనుకబడిన తరగతులకు సాధికారత కల్పించేందుకు **M B C కార్పొరేషన్‌కు ₹500 కోట్లు** కేటాయించి విద్యా, ఉపాధి రుణాలు అందిస్తాం.

## నేత కార్మికుల సంక్షేమం

- మేము చేనేత కార్మికులందరికీ **₹1 లక్ష వరకు వడ్డీ రహిత రుణాలు** అందించడం కోసం **కొండా లక్ష్మణ్ బాపూజీ నేతన్న క్రెడిట్ కార్డులు** అందజేస్తాం.
- మేము చేనేత కార్మికులకు కొత్త పవర్‌లూమ్, హ్యాండ్లూమ్, అనుబంధ **యంత్రాల కొనుగోలుపై సబ్సిడీ** అందించేందుకు **నేతన్న నేస్తం** ప్రారంభిస్తాం.
- మేము **నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NHDC)** ద్వారా రాష్ట్రంలోని **చేనేత కార్మికులకు సబ్సిడీ నూలు** మరియు ఇతర పెట్టుబడి అవసరాలు ఏడాది పొడవునా అందుబాటులో ఉండేలా చూస్తాం. రాష్ట్రంలోని ప్రతి చేనేత కార్మికుడు NHDC కింద నమోదై ఉండేలా చూస్తాం.
- మేము స్థానిక హస్త కళలను ప్రోత్సహించేందుకు అన్ని ప్రధాన పట్టణాల్లో **కిన్నెరసాని వీవర్స్ ఎంపోరియంలను** ఏర్పాటు చేస్తాం.

## గీత కార్మికుల సంక్షేమం

- మేము తెలంగాణ **కల్లుగీత కార్మికుల ఫైనాన్స్ కార్పొరేషన్‌కు** తగినన్ని నిధులు కేటాయిస్తాం తద్వారా విద్య మరియు ఉపాధి ప్రయోజనాల కోసం తక్కువ వడ్డీ రుణాలు అందిస్తాం.
- మేము కల్లు గీత కార్మికులందరి రవాణా అవసరాల కోసం **ఉచితంగా మోపెడ్స్**

అందించేందుకు **సర్వాయి పాపన్న గౌడ్ గీతన్న వాహన పథకం** ప్రారంభిస్తాం.

- మేము **మిషన్ నీరా** ప్రారంభించి **100 నీరా కియోస్క్‌లు** నెలకొల్పడం ద్వారా నీరా వ్యాల్యూ చైన్ అభివృద్ధి మరియు కల్లుగీత కార్మికుల ఆర్థిక స్వావలంబనకు కృషిచేస్తాం.

## కార్మికవర్గ సంక్షేమం

### కళాకారులు మరియు చేతివృత్తుల వారికి ప్రోత్సాహం

- మేము **విదేశాల్లోని తెలంగాణవాసుల సంక్షేమం** కోసం కొత్త శాఖను ఏర్పాటు చేస్తాం.
- మేము **గౌరవ కళా పురస్కారం** ప్రారంభించి, తెలంగాణ కళాకారులకు ఏటా **₹50,116ల నగదు బహుమతి** అందించడం ద్వారా సంగీతం, నాట్యం, నాటకం, జానపద కళల్లో ఉత్తమ సేవలు అందించిన కళాకారులను సన్మానిస్తాం.
- మేము స్థానిక చేతివృత్తులు, వంటకాలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు **తెలంగాణ కళా బజార్లను** నిర్వహించడం ద్వారా స్థానిక కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పిస్తాం.
- మేము తెలంగాణ స్థానిక కళలు, హస్తకళలు, చేతివృత్తులకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చేలా దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో **మంజీరా చేతివృత్తుల ఎంపోరియంలను** ఏర్పాటు చేస్తాం.
- మేము వెనుకబడిన వర్గాల జానపద కళాకారులకు **₹5,000 ఆర్థిక సాయం** అందించేందుకు **జానపద పథకం** ప్రారంభిస్తాం.



## అసంఘటిత రంగ సంక్షేమం

- మేము ప్రతి అసంఘటిత కార్మికుడినీ **ఈ-శ్రమ్ పోర్టల్‌లో** రిజిస్టర్ అయ్యేలా చూసి వారికి అన్ని కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలు వర్తింపజేస్తాం.
- మేము తెలంగాణలోని **ఒక కోటి అసంఘటిత కార్మికులకు ₹2 లక్షల జీవిత బీమా** కల్పించేందుకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన తరహాలో **కార్మిక బీమా పథకం** ప్రారంభిస్తాం.
- మేము నిర్మాణరంగ కార్మికులకు **₹1 లక్ష వరకు** తాకట్టు లేని రుణాలు అందించేందుకు **కార్మిక క్రెడిట్ కార్డ్‌లను** అందిస్తాం.
- మేము అన్ని ప్రధాన ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు తదితర అన్ని సౌకర్యాలతో **కార్మిక విశ్రమశాలలు** నిర్మిస్తాం.
- మేము **భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డుకు** తగినన్ని నిధులు కేటాయించి వారికి అందించే సామాజిక భద్రత పథకాల నిరాటంకంగా అమలు జరిగేలా చూసుకుంటాం.
- మేము పీఎం స్వానిధి ద్వారా **6 లక్షల వీధి వ్యాపారులకు ₹50,000 వరకు** ఎటువంటి తనఖా లేకుండా రుణాలు అందిస్తాం.
- మేము 10 లక్షల మంది గృహ కార్మికులకు బీమా అందించడం, నైపుణ్యం పెంచడం మరియు ఆర్థిక సహాయం అందించడం కోసం **గృహ కార్మికుల కార్పొరేషన్** ఏర్పాటు చేస్తాము.
- మేము బీడీ కార్మికులకు **₹5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా** కల్పించేందుకు **బీడీ కార్మిక ఆరోగ్య బీమా పథకం** ప్రారంభిస్తాం.
- మేము **సఫాయి కర్మచారిలకు** మెకానికల్ శానిటేషన్ పరికరాలను కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందిస్తాం మరియు ఆపరేట్ చేయడానికి సాంకేతిక శిక్షణ కూడా అందిస్తాం.
- మేము 5 లక్షల గిగ్ వర్కర్ల అభివృద్ధి, సాధికారత కోసం **తెలంగాణ గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు** ఏర్పాటు చేయడంతో పాటు వారికి అన్ని కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు అందేలా చూస్తాం.
- మేము ఆటో మరియు ట్యాక్సీ డ్రైవర్లు నూతన వాహనాలు కొనుగోలు చేసేందుకు **₹5 లక్షల వరకు** తాకట్టు రహిత రుణాలు అందించేందుకు **వాహనమిత్ర పథకం** ప్రారంభిస్తాం.
- మేము విద్యా మరియు వ్యవస్థాపక రుణాలతో లాయర్లు మరియు అడ్వకేట్లకు మద్దతు ఇవ్వడానికి **బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ₹300 కోట్ల కార్పస్ ఫండ్** ఏర్పాటు చేస్తాం.

## వలస కార్మికుల సంక్షేమం

- మేము **విదేశాల్లోని తెలంగాణవాసుల సంక్షేమం** కోసం కొత్త శాఖను ఏర్పాటు చేస్తాం.

- మేము గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం **సమగ్ర గల్ఫ్ వలస కార్మిక పాలసీని** తీసుకొస్తాం మరియు ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ఏజన్సీని ఏర్పాటుచేస్తాం.
- మేము **గల్ఫ్ దేశాల్లో** తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం **తెలంగాణ భవన్‌ల** ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తాం.
- మేము పీఎం జీవన్ జ్యోతి యోజన ద్వారా **గల్ఫ్ వలస కార్మికులకు ₹2 లక్షల జీవిత బీమా** కల్పిస్తాం.
- మేము రాష్ట్రం నుండి వలస వెళ్లిన కార్మికులందరి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు **వలస కార్మికుల సంక్షేమ బోర్డును** ఏర్పాటు చేస్తాం.
- మేము వలస కార్మిక కుటుంబాల్లోని **మహిళలకు ₹1 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణాలు** అందించి వారి ఆదాయం పెంచే అవకాశాలను కల్పిస్తాం.

## ఉద్యోగుల సంక్షేమం

- మేము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ **వేతన సవరణ సంఘం (P R C )** సిఫార్సులు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం.
- మేము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నిబంధనలకు అనుగుణంగా పదోన్నతులు మరియు బదిలీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం మరియు సంబంధిత వర్గాలతో సంప్రదించి **జి.ఓ. 317**ను పునఃపరిశీలిస్తాము.
- మేము **ఉద్యోగుల హెల్త్ కార్డ్‌లు** అన్ని ఆసుపత్రులలో ఆమోదించబడేలా మరియు సకాలంలో బిల్లు చెల్లింపులు జరిగేలా చూస్తాం.




## సింగరేణి ఉద్యోగుల సంక్షేమం

- మేము **సింగరేణిని ప్రైవేటీకరించకుండా** ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలంగాణ ప్రజలకు బలంగా హామీ ఇస్తున్నాం.
- మేము **సింగరేణి కార్మికుల ఫించన్ల సమస్యల పరిష్కారం** మరియు తదనుగుణంగా ఫించన్ల సవరణలు ప్రతిపాదించేందుకు **నిపుణుల కమిటీని** ఏర్పాటు చేస్తాం.
- మేము సింగరేణి ఉద్యోగులు మరియు వారి కుటుంబాల కోసం **ఒక యూనివర్శిటీ మరియు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి** ఏర్పాటు చేస్తాం.
- మేము **సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను** కోల్ ఇండియా లిమిటెడ్‌తో సమానంగా **పెంచుతాం.**
- మేము తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల్లో బొగ్గు క్షేత్రాలను అక్వైర్ చేసుకునేందుకు **బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించే వేలం ప్రక్రియలో చురుగ్గా** పాల్గొంటాం.

## టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం

- మేము **ఆర్టీసీ కార్మికులకు నూతన వేతన సవరణ కమిషన్** ప్రకారం అన్ని బకాయిలు మరియు పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం ఏర్పడిన ఒక నెలలోనే చెల్లిస్తాం.
- మేము **టీఎస్ఆర్టీసీలో ఖాళీలను** గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే **వాటిని భర్తీ చేసేందుకు రోడ్ మ్యాప్‌ను** రూపొందిస్తాం.
- మేము టీఎస్ ఆర్టీసీ తార్నాక ఆసుపత్రిని **అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ మెడికల్ సెంటర్‌గా** అభివృద్ధి చేస్తాం.






# సాంస్కృతిక పునరుజ్జీవనం

విభిన్న సంస్కృతులు, సంప్రదాయాల నిధి తెలంగాణ. శతాబ్దాల వారసత్వ సంపదే మన గుర్తింపు. **"సకల జనుల సౌభాగ్య తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీవనం"** కోసం మన సాంస్కృతిక విలువలను, మన విశిష్ట వారసత్వాన్ని కాపాడుకుంటామని మరియు మన కళాకారులు మరియు కళారూపాలకు ప్రోత్సాహం అందిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము.

## సాంస్కృతిక మేల్కొలుపు

- మేము తెలంగాణపై విదేశీ దురాక్రమణదారుల శతాబ్దాల అణచివేతకు సెలవు పలికి తెలంగాణ పునర్వైభవానికి ప్రణాళికను రూపొందించేందుకు **త్రిలింగదేశ కమిటీని ఏర్పాటు** చేస్తాం. ఆ దిశలో తొలి అడుగుగా హైదరాబాద్‌ను భాగ్యనగరంగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా మరియు నిజామాబాద్‌ను ఇందూరుగా వాటి అసలు పేర్లను పునరుద్ధరిస్తాం.
- మేము **తెలంగాణ విమోచన ఉత్సవాలను** పూర్తి రాష్ట్ర ప్రభుత్వ గౌరవాలతో 3 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తాం.
- మేము **తెలంగాణ రజాకార్ల అకృత్యాల సంస్మరణ** రోజుగా ఆగస్టు 27వ తేదీని 1948 నాటి బైరాన్‌పల్లి మారణకాండ స్మరణలో భాగంగా నిర్వహిస్తాం.
- మేము తెలంగాణ కళలు, సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని చాటేలా **₹100 కోట్లు మంజూరు చేసి** మునుపెన్నడూ లేని విధంగా హైదరాబాద్‌లో **కాకతీయ గణపతి దేవ మ్యూజియం** నిర్మిస్తాం.
- మేము **పేరిణి నాట్యం, బుర్రకథ, ఒగ్గు కథ** మొదలైన ప్రత్యేక కళారూపాలను ప్రోత్సహించడంలో భాగంగా స్థానిక జానపద కళాకారులందరికీ వేదికను అందించడానికి మునుపెన్నడూ లేని విధంగా ప్రధాన క్షేత్రాల్లో **తెలంగాణ సాంస్కృతిక మహోత్సవం** పేరిట ప్రదర్శనలు నిర్వహిస్తాం.
- మేము రంగస్థల నాటకాలు, నాట్యం, సంగీతం, జానపద కళల ప్రోత్సాహానికి వరంగల్, నిజామాబాద్, నల్గొండ మరియు మహబూబ్‌నగర్‌లలో **4 నటరాజ రామకృష్ణ ప్రదర్శన కళా క్షేత్రాలు ఏర్పాటు** చేస్తాం.
- మేము స్థానిక సాహితీ ఔత్సాహికులకు, యువకులకు అవకాశమిస్తూ **సినారె భాషా ఉత్సవం** పేరిట తెలంగాణ సాహిత్య పండుగను నిర్వహిస్తాం.
- నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన **సర్వాయి పాపన్న గౌడ్, రాంజీ గోండ్, కొమ్రం భీమ్, వందేమాతరం రామచంద్రరావు, స్వామి రామానంద తీర్థ, దొడ్డి కొమురయ్య, కృష్ణస్వామి ముదిరాజ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, షోయబుల్లాఖాన్** వంటి అనేక మంది మహోన్నత వ్యక్తులను స్మరించుకుంటూ హైదరాబాదులో వారి జ్ఞాపకార్థం ఒక మ్యూజియం ఏర్పాటు చేస్తాం.



## పండుగల నిర్వహణ

- మేము బోనాలు, బతుకమ్మ, బంజారా తీజ్ మొదలైన పండుగలను వైభవంగా నిర్వహించేందుకు **₹50 కోట్ల బడ్జెట్‌తో ఉత్సవ నిధిని** ఏర్పాటు చేసి సాంస్కృతిక స్ఫూర్తిని చాటుతాం.
- మేము **బతుకమ్మ పార్కులు, ఘాట్‌ల అభివృద్ధి** మరియు సుందరీకరణతో పాటు **బతుకమ్మ పండుగ** నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.
- మేము **దసరా బుట్ట పథకం** ప్రారంభించి, అన్ని ఇండ్లలోనూ దసరా పండుగ సమాన ఉత్సాహంతో జరుపుకునేలా అట్టడుగు వర్గాల మహిళలందరికీ నూనె, బెల్లం, నువ్వులు, అటుకులు, చింతపండుతో కూడిన బుట్టలను పంపిణీ చేస్తాం.

## జాతరల ప్రాముఖ్యతను కాపాడటం

- మేము **మేడారం జాతరను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తాం.**
- మేము **₹100 కోట్లతో మేడారం జాతర నిధిని** ఏర్పాటు చేసి, కుంభమేళా తరహాలో మేడారం యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందిస్తాం.
- మేము మేడారం జాతర సమయంలో వరంగల్ నుంచి మేడారం వరకు రెండు రోజులు **ఉచిత బస్ సేవలను** అందిస్తాం.
- మేము **₹10 కోట్లు కేటాయించి** కురుమూర్తి జాతర, గొల్లగట్టు జాతర, నాగోబా జాతర తదితర **జాతరలకు ప్రాచుర్యం** కల్పిస్తాం.



## భక్త రామదాసు దేవాలయ సమృద్ధి

- మేము తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో **₹500 కోట్లు కేటాయిస్తూ** స్వతంత్ర ఆలయ బోర్డులు ఏర్పాటుచేసి, **5 పురాతన ఆలయాలైన** భద్రాచల సీతారామచంద్ర స్వామి ఆలయం, అలంపూర్ జోగులాంబ ఆలయం, వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయం, కొండగట్టు అంజనేయ స్వామి ఆలయం మరియు బాసర జ్ఞాన సరస్వతీ ఆలయాల **పునరుద్ధరణ, పునరుజ్జీవనం మరియు అధునీకరణ** చేస్తాం.
- మేము భద్రాచలం ఆలయ నగరిలో భక్తులకు అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా మునుపెన్నడూ లేని విధంగా **శ్రీ రామభద్ర కారిడార్‌ను అభివృద్ధి** చేస్తాం.
- మేము కొమురవెల్లి మల్లన్న ఆలయం, దేవరకద్ర కురుమూర్తి ఆలయం, కొలనుపాక ఆది జాంభవ మఠం, నారాయణపేట మాతా మాణికేశ్వరి ఆలయం, గంగాపురం చెన్న కేశవ స్వామి ఆలయాల వంటి ప్రముఖ **ఆలయాలను పునరుద్ధరిస్తాం.**



## దైవ ప్రోత్సాహం

- మేము **అర్చకులందరికి నెలవారీ ₹11,116 గౌరవ వేతనం** అందిస్తాం.
- మేము శబరిమల, తుల్జాపూర్ మరియు కొండగట్టు దీక్షలు తీసుకునే మరియు తీర్థయాత్రలు చేసే అట్టడుగు వర్గాల **భక్తులకు ₹5,116 ఆర్థిక సాయం** అందిస్తాం.
- మేము వయో వృద్ధులకు ప్రయాణ చార్జీల్లో రాయితీ కల్పించేందుకు శబరిమల, తిరుపతి, చార్ ధామ్, కాశీ, రామేశ్వరం మరియు అయోధ్య వెళ్లే యాత్రికులకు **తీర్థ యాత్ర పథకం** అమలు చేస్తాం.

## పర్యాటక సామర్థ్య ఆవిష్కరణ

- మేము పర్యాటకుల సాంద్రతను రెట్టింపు చేసి పర్యాటక రంగ ఆదాయాన్ని పెంచేలా **తెలంగాణ టూరిజం పాలసీ 2024ను** ప్రారంభిస్తాము.
- మేము **స్వదేశ్ దర్శన్ స్కీమ్ 2.0** తరహాలో **వోకల్ ఫర్ లోకల్** టూరిజం ప్రోగ్రామ్‌ను ప్రారంభించి ఈ కింది ప్రాంతాలను డెస్టినేషన్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తాము.
  - ఒక **వెల్‌నెస్ టూరిజం సెంటర్‌గా వికారాబాద్,** అనంతగిరి కొండల్లో యోగా మరియు నేచురోపతి ప్రాధాన్యతను చాటుతుంది.
  - ఒక **హెరిటేజ్ టూరిజం సెంటర్‌గా రామప్ప,** పురాతన ఆలయ నిర్మాణ వైభవాన్ని చాటుతుంది.
  - **విలేజ్ టూరిజం సెంటర్‌గా పోచంపల్లి,** తెలంగాణ గ్రామీణ చేతివృత్తుల వైభవాన్ని చాటుతుంది.
  - **మెడికల్ టూరిజం సెంటర్‌గా హైదరాబాద్,** ప్రపంచ స్థాయి నాణ్యమైన వైద్య సేవలకు గమ్యస్థానం అవుతుంది.
- **స్వదేశ్ దర్శన్ పథకం** తరహాలో మేము **థీమాటిక్ టూరిజం** ప్రోత్సహిస్తాం:
  - **గిరిజన సర్క్యూట్:** ములుగు - లక్నవరం - మేడారం - తాడ్వాయి - దామరవి - మల్లూరు - బొగత జలపాతాలు.
  - **ఫోర్ట్ సర్క్యూట్:** వరంగల్ కోట, రాచకొండ కోట, గోల్కొండ కోట, నిజామాబాద్ కోట మరియు దోమకొండ కోట.
  - **ఎకో-టూరిజం సర్క్యూట్:** తెలంగాణ తూర్పు వైపున ఉన్న కవాల్ వన్యప్రాణి అభయారణ్యం (WLS), భూపాలపల్లి WLS, కిన్నెరసాని WLS మరియు అమ్రాబాద్ WLS
  - **రివర్‌సైడ్ సర్క్యూట్:** ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల పొడవునా కృష్ణా మరియు గోదావరి రివర్ సర్క్యూట్‌లు.

- మేము **వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి, అలంపూర్‌లోని నవ బ్రహ్మ దేవాలయం** వంటి ప్రాచీన కట్టడాలను పునరుద్ధరించి యునెస్కో జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తాం.
- మేము **మైస్ (MICE) టూరిజంను** ప్రోత్సహించేందుకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ మరియు నిజామాబాద్‌లలో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో **కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌లను** నిర్మిస్తాం.

## హైదరాబాద్: సినిమా గ్లోబల్ హబ్

- మేము హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో **పైడి జయరాజ్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్‌ను** ఏర్పాటు చేస్తాం.
- మేము హైదరాబాద్‌లో **వీఎఫ్ఎక్స్ పార్క్‌ను** నెలకొల్పి వీఎఫ్ఎక్స్, యానిమేషన్ రంగంలో హైదరాబాద్‌ను **గ్లోబల్ హబ్‌గా** మారుస్తాం.





# సమతుల్య ఆర్థిక- పారిశ్రామిక ప్రగతి

కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ఆర్థిక వ్యవస్థనే మూలస్తంభం. మేము ఆవిష్కరణలకు ఊతమిచ్చి, వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తూ సమ్మిళిత అభివృద్ధికి విలువనిచ్చే $500 బిలియన్ల ఆర్థిక వ్యవస్థను ఆకాంక్షిస్తున్నాం. సుస్థిర ఉపాధిని సృష్టించి, జీవన ప్రమాణాలను పెంచి, **“సకల జనుల సౌభాగ్య తెలంగాణలో సమతుల్య ఆర్థిక పారిశ్రామిక ప్రగతి”**ని సాకారం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

## పటిష్ట ఆర్థిక వ్యవస్థకు రోడ్‌మ్యాప్

- మేము 2028 నాటికి తెలంగాణను **500 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా** మారుస్తాం. IT రంగ అభివృద్ధి మాత్రమే కాకుండా శ్రామికవర్గానికి ఉపాధినిచ్చే ఉత్పత్తి రంగాన్ని మరియు అత్యాధునిక పరిశ్రమల సామర్థ్యాన్ని పెంపొందిస్తాం.
- మేము వచ్చే 5 ఏళ్లలో **₹5 లక్షల కోట్ల పెట్టుబడులను** ఆకర్షించి, దేశంలో **విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI)** ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టాలనే లక్ష్యంతో పనిచేస్తాం.
- మేము తెలంగాణలో పెట్టుబడులు పెరిగేలా ఏటా **ట్రయల్‌బ్లేజింగ్ తెలంగాణ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ని** నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వర్గాలకు ఆహ్వానం పలుకుతాం.

## తెలంగాణ సమృద్ధి కారిడార్స్

- మేము **హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను** ఉత్పత్తి రంగానికి గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి చేసి, **5 లక్షల నూతన ఉపాధి** మరియు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తాము.
- మేము ఆటోమొబైల్ మరియు అనుబంధ పరిశ్రమలకు ఊతమిస్తూ, సౌరవిద్యుత్ పరికరాల తయారీ యూనిట్లను ప్రోత్సాహకాలు ఇస్తాము మరియు వజ్రాభరణాల పరిశ్రమలను ప్రోత్సహిస్తాము.
- మేము **హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్‌ను** నిర్మించి, ఈ ప్రాంత ఆర్థిక శక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తాం.
- మేము 4 ఇండస్ట్రియల్ నోడ్‌లకు ప్రాధాన్యతనిస్తూ మునుపెన్నడూ లేని విధంగా **ఇండస్ట్రియల్ డైమండ్ కారిడార్‌ను** అభివృద్ధి చేస్తాము:
  - ఆదిలాబాద్-ఆసిఫాబాద్ నోడ్‌ను సిమెంట్ మరియు టెక్స్‌టైల్ ఇండస్ట్రీ క్లస్టర్‌గా అభివృద్ధి.
  - సంగారెడ్డి-జహీరాబాద్ నోడ్‌ను ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రంగా అభివృద్ధి.
  - మహబూబ్‌నగర్-గద్వాల్-నారాయణపేట నోడ్‌ను టెక్స్‌టైల్ మరియు వెదురు పరిశ్రమ కేంద్రంగా అభివృద్ధి.
  - నల్గొండ-ఖమ్మం నోడ్‌ను రెన్యూవబుల్ ఎనర్జీ పరికరాల తయారీ కేంద్రంగా అభివృద్ధి.
- మేము ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ మరియు మహబూబ్‌నగర్‌లలోని **సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కులను ఏర్పాటు** చేస్తాం మరియు ఉద్యోగ కల్పన ఆధారిత ప్రోత్సాహకాలను అందిస్తూ ప్రోత్సహిస్తాం.

## ఉత్పత్తిరంగ విప్లవం పునరుజ్జీవం

- **రాష్ట్ర జిఎస్‌డిపిలో** ఉత్పత్తి రంగం వాటాను **25%కి పెంచడం ద్వారా 20 లక్షల కొత్త ఉపాధి** మరియు స్వయం ఉపాధి అవకాశాల కల్పన జరిగేలా ఉత్పత్తి రంగం నేతృత్వంలోని పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

### $250 బిలియన్ ఫార్మాసూటికల్ ఇండస్ట్రీ లక్ష్యం

- మేము **హైదరాబాద్ ఫార్మా సిటీని** అభివృద్ధి చే సేందుకు **₹1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో** పటిష్టమైన మౌలిక వసతులను కల్పిస్తాం.
- మేము జనగాం SEZను **API మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా** అభివృద్ధి చేసి, ఫార్మాసూటికల్ ముడి పదార్థాల్లో ఆత్మనిర్భరతకు కృషిచేస్తాం.
- మేము **జీనోమ్ వ్యాలీని** ఫార్మసూటికల్ మరియు లైఫ్ సైన్సెస్ ఇండస్ట్రీలకు **గ్లోబల్ R & D సెంటర్‌గా అభివృద్ధి** చేస్తాం.

### వస్త్ర పరిశ్రమ పరివర్తన

- మేము **పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి** పూర్తి సహకారం అందిస్తాం.
- మేము **4 కొత్త టెక్స్‌టైల్ పార్కులను** పోచంపల్లి, గద్వాల్, నారాయణ్‌పేట్ మరియు ఆసిఫాబాద్‌లో ఏర్పాటుచేస్తాం.

### రక్షణరంగ ఆత్మనిర్భరత

- మేము **2 ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పార్కులను** ఏర్పాటుచేయడం ద్వారా హైదరాబాద్‌ను **రక్షహబ్‌గా** నిర్మించి స్వదేశీ శక్తితో రక్షణరంగ ఉత్పత్తి - అధునీకరణలో ఆత్మనిర్భరతను సాకారం చేస్తాం.
- మేము **డ్రోన్ టెస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్** ద్వారా తెలంగాణలో **డ్రోన్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు** చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.

### ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి వృద్ధి

- మేము సంగారెడ్డిలో **సెమీకండక్టర్ పార్కును** నిర్మిస్తాము అలాగే **25,000 మందికి ఉపాధి** మరియు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి **సెమీకండక్టర్ వేఫర్ ఫ్యాబ్రికేషన్ (FAB)** సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తాం.
- మేము ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో **₹1 లక్ష కోట్ల విలువైన పెట్టుబడులను** ఆకర్షించడంతో పాటు **1 లక్ష ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు** కల్పిస్తాం.
- మేము **EV పరిశ్రమలకు ప్రోత్సాహకాలు మరియు రాయితీలను అందించడం** ద్వారా తెలంగాణను **ఎలక్ట్రిక్ వాహనాల (EV) హబ్‌గా** మారుస్తాం. మేము 2025 వరకు EV లకు **100% రోడ్ ట్యాక్స్**

మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు మాఫీచేస్తాం.

- మేము **₹500 కోట్ల పెట్టుబడులతో** జహీరాబాద్‌లోని ఈవీ పార్క్‌ను విస్తరిస్తాం.

## ఆధునిక కాల పరిశ్రమల అభివృద్ధి

- మేము **ఏవియేషన్ మెయింటెనెన్స్ రిపేర్ మరియు ఓవర్‌హాల్ (M R O )** పరిశ్రమను **₹10,000 కోట్ల పరిశ్రమగా** మారుస్తాము.
- మేము **గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లను ఏర్పాటు** చేయడానికి M N C లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా తెలంగాణను **అత్యాధునిక గ్లోబల్ R&D సెంటర్లకు హబ్‌గా** నిలబెట్టాలని కోరుకుంటున్నాము.

## MSMEలకు ఊతం

- మేము **₹10,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు** చేయడం ద్వారా MSMEల సంఖ్యను రెండింతలు చేయడంతో పాటు **అదనంగా 20 లక్షల ఉపాధి** మరియు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.
- మేము **MSME రిసర్జన్స్ అండ్ రివైవల్ నిధిని** ప్రారంభించి నష్టాల్లో ఉన్న M S M E ల సమగ్ర పునరుద్ధరణకు కృషిచేస్తాం.
- మేము సుముఖంగా ఉన్న M S M E కార్మికులందరినీ **100% నేషనల్ పెన్షన్ స్కీమ్ ఫర్ ట్రేడర్స్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయిడ్ పర్సన్స్** పరిధిలోకి తీసుకొస్తాం.
- మేము అచ్చంపేటలో **బ్యాంబూ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు** చేస్తాం మరియు ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలను అందిస్తాం.
- మేము రామగుండంలో **ఫ్లై యాష్ బ్రిక్ పరిశ్రమలను** ప్రోత్సహించేందుకు స్థానిక యువత మరియు పారిశ్రామికవేత్తలకు **ఆర్థిక మరియు సాంకేతిక సహకారం** అందిస్తాం.
- మేము **నిర్మల్‌లో ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలతో కూడిన టాయ్ పార్క్‌ను ఏర్పాటు** చేసి స్థానిక ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలను అందజేస్తాం.

## స్టార్టప్ కేంద్రీకృత తెలంగాణ

- మేము **10,000 కొత్త స్టార్టప్‌లను** స్థాపించి, రాష్ట్రాన్ని **ప్రపంచ స్టార్టప్ వ్యాలీగా** నిర్మించే లక్ష్యంతో **తెలంగాణ స్టార్టప్ పాలసీ 2024**ను తీసుకొస్తాం.
- మేము **తెలంగాణ గ్లోబల్ స్టార్టప్ క్యాపిటల్‌గా** మారడానికి ఇంక్యుబేషన్ సౌకర్యాలు మరియు పెట్టుబడిదారుల నెట్‌వర్క్ యాక్సెస్‌ను అందించడం ద్వారా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో **33 స్టార్టప్ టౌన్‌షిప్‌లను** సృష్టిస్తాము.

- మేము **₹1,000 కోట్లతో తెలంగాణ స్టార్టప్ ఫండ్ ఏర్పాటు** చేసి, వ్యవసాయం, మహిళా భద్రత మరియు పాలన వంటి రంగాలకు చెందిన స్టార్టప్‌లకు రుణ సహాయం అందించడానికి ప్రధాన్యత ఇస్తాం.
- మేము స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు మరియు పరిశ్రమ నిపుణులు కలిసి పనిచేసే వేదికను కల్పించేందుకు **తెలంగాణ యాన్యువల్ స్టార్టప్ సమ్మిట్‌ను** నిర్వహిస్తాము.

## తెలంగాణ ఎక్స్‌పోర్ట్ పాలసీ

- మేము IT ఎగుమతులను రెట్టింపు చేసి **₹5 లక్షల కోట్లకు పెంచడంతో పాటు 5 లక్షల ఉద్యోగాలను** సృష్టించే నిర్ణీత లక్ష్యంతో IT ఎక్స్‌పోర్ట్ ఎకోసిస్టంను బలోపేతం చేయడానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తాం.
- మేము **తెలంగాణ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ పాలసీ 2024** మరియు జిల్లా స్థాయి ఎక్స్‌పోర్ట్ యాక్షన్ ప్లాన్ రూపొందించి రాష్ట్ర సరుకు ఎగుమతుల వాటాను పెంచుతాం.
- మేము కేంద్ర ప్రభుత్వ సహకారంతో **డ్రై పోర్ట్, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్** ఏర్పాటు చేస్తాం.



# నోట్స్

# నోట్స్

# నోట్స్

# భారతీయ జనతా పార్టీ
# తెలంగాణ

ప్రగతి ప్రణాళిక 2023

డౌన్‌లోడ్ చేయడానికి QR కోడ్‌ని స్కాన్ చేయండి

# భారతీయ జనతా పార్టీ
# తెలంగాణ



కమలం గుర్తుకు ఓటేయండి. బిజెపిని గెలిపించండి.